

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 29 నవంబరు 2025 పేజీలు 8


## సర్పంచ్ రిజర్వేషన్లు మారడంతో..

# ఖంగుతిన్న నేతలు

- బీసీలకు ఒకే స్థానం- అయోమయంలో బీసీ శ్రేణులు
- అనుకున్న స్థానాలు దక్కకపోవడంతో నిరాశలో ఆశావహులు
- అవకాశాలు కోల్పోయిన నేతలు - ప్రత్యామ్నాయల కోసం అన్వేషణ
- సతీమణులను పోటీలో దింపడానికి పతులు రంగం సిద్ధం



**లింగాల, సూర్యన్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికల సంగ్రామం రిజర్వేషన్ల ప్రక్రియ కీలకం సర్పంచ్ రిజర్వేషన్లు మారడంతో అనుకున్న స్థానాలు దక్కక ఆశావాహులకు నిరాశ కలిగించింది. డిసెంబర్ 17న మూడో విడతలో 23 గ్రామపంచాయతీలకు, 206 వార్డులకు ఎన్నికలు జరగనుండగా డిసెంబర్ 3న నామినేషన్ల ఘట్టం తెర లేవనుండడంతో గ్రామాలలో ఉత్కంఠ నెలకొంది. తాము అనుకున్న రీతిలో వివిధ గ్రామాల సర్పంచ్ రిజర్వేషన్లు కేటాయింపు జరగకపోవడంతో పోటీ చేసే అవకాశం కోల్పోయిన నేతలు చేసేది లేక ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తూ తమకు అనుకూలంగా ఉండేవారికి రంగంలో దింపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నామినేషన్ స్వీకరణ ప్రక్రియ సమీపిస్తుండడంతో వివిధ పార్టీల నేతలు రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికల బరిలో నిలపడానికి అభ్యర్థుల వేటలో నిమగ్నమయ్యారు. లింగాల మండలంలో 23 గ్రామపంచాయతీలలో బీసీలకు క్యాంపు రాయవరం( బీసీ జనరల్ ) ఒకటే స్థానం దక్కడంతో కంగుతిన్న బీసీ శ్రేణులు తీవ్ర నిరాశలు మునిగిపోయారు. తాము ఆశించిన స్థాయిలో రిజర్వేషన్లు తారుమారు కావడంతో డైలమాలో పడ్డ బిసి శ్రేణులు జనరల్ స్థానాల్లో ఏ విధంగా ప్రభావితం చేస్తారనే దానిపై రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. లింగాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానం ఎస్టీ కి వస్తుందని భావించిన గిరిజన నాయకులు అది కాస్త జనరల్ మహిళకు దక్కడంతో గిరిజన నేతలు ఖంగు తిన్నారు. గత రెండేళ్లుగా ఈ స్థానంపై నమ్మకం పెంచుకున్న అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన గిరిజన నాయకులు పెంచుకున్న గంపెడంత ఆశలు కాస్త అడియాశలు అయ్యాయి. లింగాల జనరల్ మహిళ స్థానంలో పోటీకి రాజకీయ పక్షాలు గిరిజనులకు అవకాశం ఇస్తారనేది ప్రశ్నార్థకంగా మారిన తముపోటీలో నిలవాలని ప్రయత్నాలను గిరిజన ఆశావాహులు ముమ్మరం చేస్తూబడా నాయకులను ప్రసన్నం చేసుకోవడానికి పావులు కలుపుతున్నారు. కోమిటికుంట, బాకారం, మగ్దుంపూర్ గ్రామాలను ఎస్సీకి రిజర్వు చేయడంతో అక్కడ నిలబడే అవకాశం కోల్పోయిన బీసీ, ఓసి నాయకులు తమకు అనుకూలంగా ఉన్న ఎస్సీలను ఎన్నికల బరిలో నిలపడానికి అన్వేషణ సాగిస్తున్నారు. వల్లభాపూర్, శాయిన్ పేట, లింగాల, అంబటిపల్లి జనరల్ మహిళకు రావడంతో తమ తమ సతీమణులను పోటీలో దింపడానికి పతులు రంగం సిద్ధం చేసుకుంటు ప్రధాన పార్టీల మద్దతు పొందడానికి సంప్రదింపులకు తెర లేపారు. అదేవిదంగా అవుసలి కుంట, చెన్నంపల్లి, కేసీ తాండ, అప్పాయిపల్లి ఎస్టి మహిళకు కేటాయించగా వాటిపై ఆశలు పెట్టుకుని ఇతర వర్గాల నాయకులు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తూండగా గట్టిపట్టున్న గిరిజన నాయకులు తమ భార్యలను రంగంలో దింపడానికి ప్రయత్నిస్తుండడంతో గట్టి పోటీ నెలకొంది. జిలుగుపల్లి, సురాపూర్, దారారం, ఎంసీ తాండ, శ్రీరంగాపురం ఎస్టీ జనరల్ కు కేటాయించగా అవకాశం కోల్పోయిన నాయకులు వాటిపై పట్టు నిలుపుకోవడానికి తమ అనుచరగణంలో నమ్మకస్తులను రంగంలో దింపాలని ప్రయత్నాలు ముమ్మరం చేశారు. దత్తారం, కొత్తకుంటపల్లి, పద్మనపల్లి, రాంపూర్, రాయవరం అన్ రిజర్వేషన్ రావడంతో పోటీ చేయడానికి ఆశావాహులందరికీ కలిసి వచ్చినట్టయింది.మండల పరిధి లోని నల్లమల అటవీ ప్రాంతంలో గల అప్పాపూర్ చెంచుపెంట ఎస్టి మహిళకు కేటాయించడం కుల సంఘాలతో మంథనాలు జరుపుతుందడం కోసమెరుపు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** తొలి విడత గ్రామ పంచాయతీలకు జరుగనున్న ఎన్నికలలో రెండవ రోజు రాజాపూర్, తిరుమలాపూర్ పంచాయతీ కార్యాలయంలలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రంలో సదుపాయాలు పరిశీలించారు. నామినేషన్ పత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న

మిగతా 2లో

## నామినేషన్ల స్వీకరణ సమర్ధవంతంగా నిర్వహించాలి

- గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా నిష్పాక్షికంగా జరిగేలా చూడాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటాం
- జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్
- రెండవ సాధారణ ఎన్నికల నేపద్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ స్వీకరణల ప్రక్రియన్ ఎన్నికల సిబ్బంది సమర్ధవంతంగా నిర్వహించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**తెలకపల్లి సూర్యన్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల రెండవ రోజైన శుక్రవారం తెలకపల్లి మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి, తెలకపల్లి క్లస్టర్లలో కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్‌తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలకపల్లి క్లస్టర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలకపల్లి, రాకొండ, రామ్‌రెడ్డిపల్లి, కమ్మరెడ్డి పల్లి దాసు పల్లి, గౌరెడ్డిపల్లి క్లస్టర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో గౌరెడ్డిపల్లి, లక్నారం, గోలగుండం, గట్టునెల్లికుదురు గ్రామాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. రిటర్నింగ్ అధికారులను నామినేషన్ ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ కేంద్రం ముందు ఫోటోతో ఓటర్ల జాబిదా అదే విధంగా గ్రామాల వార్డుల వారిగా రిజర్వేషన్ల జాబిదా అంటించాలన్నారు. నామినేషన్ కేంద్రాలకు వంద మీటర్ల పరిదిలో ఎవరూ గుంపులుగా రాకుండా చూసుకోవాలని రిటర్నింగ్ అధికారితో పాటు సహాయక రిటర్నింగ్ అధికారులక పలు సలహాలు సూచనలు అందజేసారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఎలకపల్లి మండల పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ

## సర్పంచ్, ఉప సర్పంచుల ఏకగ్రీవ తీర్మానం




**నవాబుపేట్ సూర్య న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికల నిర్వహిస్తున్న నేపథ్యంలో, మండల పరిధిలోని దొడ్డిపల్లి గ్రామ ప్రజలు శుక్రవారం సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ మద్దతుదారు వల్లూరు సువర్ణను,ఉప సర్పంచ్‌గా బీఆర్ఎస్‌పార్టీ మద్దతుదారు దేపల్లె రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు, కాగా గ్రామంలో 8వార్డులకు ఎన్నికల నిర్వహిస్తున్నట్లు,ఈ 8వార్డులలో ఎవరు గెలుపొందిన ఉపసర్పంచిగా రాములును బలపరిచే విధంగా తీర్మానం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)




వారి వివరాలను కూడా రిజిస్టర్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని అన్నారు. రాజాపూర్ మండలంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో మరియు తిరుమలాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామంలో జరుగుతున్న నామినేషన్ ప్రక్రియలు పరిశీలించిన కలెక్టర్ విజయేందిర బోయి పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్ల వివరాలను, మరియు నామినేషన్ వివరాలు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుంది. పక్కనే ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. అంగన్వాడిలలో గర్భిణీలు, పిల్లలకు సక్రమంగా పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు. వరి, మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ రాజాపూర్ మండలంలో చెన్నవెల్లి గ్రామంలోని ఐకె.పి వరిధాన్యం కొనుగోలు కేంద్రంను కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రంలో రైతులు తెచ్చిన ధాన్యం వెంటనే ఎప్పటికప్పుడు తేమశాతం చెక్ చేయాలనీ, తేమ శాతం వచ్చిన ధాన్యం తూకం వేసి కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు టాబ్‌ఎంట్రీలు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యంను వెంట వెంటనే లారీలలో లోడ్ చేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి సంబంధిత రికార్డులను పరిశీలించారు. రాజాపూర్ మండలం తిరుమలాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రం లో కలెక్టర్ రైతులతో మాట్లాడి వారికి అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. మొక్కజొన్న సేకరణ కేంద్రంలో రైతుల నుంచి సేకరించిన మొక్కజొన్న నిల్వల నాణ్యతను స్వయంగా పరిశీలించి, కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరుగుతున్నదా అనే అంశాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో తేమశాతం ప్రమాణాలు సరిగ్గా పాటించబడుతున్నాయా లేదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అలాగే ప్రతి కొనుగోలు కేంద్రంలో సరిపడా అన్ని వసతులను అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రైతులు తెచ్చిన పంటను నిల్వ చేయడంలో లేదా తరలించడంలో సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన మొక్కజొన్న ఆన్లైన్ వివరాల నమోదు ప్రక్రియను, రికార్డులను పరిశీలించారు. అనంతరం తిరుమలాపూర్ గ్రామంలో పెన్షన్ తీసుకునేందుకు వచ్చిన వికలాంగులు,వృద్ధులతో పింఛన్ల పంపిణీ పై ఆరా తీశారు.కలెక్టర్ వెంట మండల అధికారులు పాల్గొన్నారు.

# నిర్ధారణకు వెళ్తే నిలువు దోపిడే !

- దయాగ్నోస్టిక్, ల్యాబ్ కేంద్రాల్లో అడ్డగోలు ఫీజులు
- రేడియాలజిస్ట్ లేక ప్రైవేట్ కేంద్రాలకు పరుగులు
- సిండికేట్‌గా ఏర్పడి దోచుకుంటున్నారని ఆరోపణలు
- పట్టించుకోని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** చిన్న జ్వరం వచ్చి ఏ ప్రైవేట్‌లో దవాఖానకు వెళ్లినా వైద్యులు రకరకాల పరీక్షల పేరుతో దయాగ్నోస్టిక్, ల్యాబ్ సెంటర్లకు పంపుతుండగా, ఇదే అదనుగా ఆయా సెంటర్ల నిర్వాహకులు ఒక్కో పరీక్ష నిర్ధారణకు వేలకు వేల ఫీజులు గుంజుతున్నారు.మామూలు జ్వరంతో వెళ్లిన రోగులకు ఒక్క రక్తానికి సంబంధించినవే నాలుగైదు పరీక్షలు చేయిస్తున్నారు. మూత్ర పరీక్షలు అదనంగా నిర్వహించడం సాధారణమైంది. తీరా ఏ పరీక్షలో ఏమీ లేదు.. అంతా సాధారణంగానే ఉందని,జ్వరానికి సంబంధించిన మందులు రాసి రోగులను ఆశ్చర్యానికి గురి చేస్తున్నారు.ఇక ఏవైనా వ్యాధులతో దవాఖానాల్లో అడుగు పెడితే చాలు వైద్యానికంటే ఎక్కువ దయాగ్నోస్టిక్, ల్యాబ్ సెంటర్లకే దారపోయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అల్ట్రాసౌండ్, సీటీ స్కాన్, ఎక్స్‌రే వంటి విభాగాల్లో దేనికైనా రూ.వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారు. చిన్న జబ్బులతో దవాఖానల గడప తొక్కుతున్న వారికి అడ్డగోలుగా పరీక్షలు రాయడం, నిర్ధారణ కేంద్రాల్లో దోచుకోవడం వనపర్తి జిల్లా కేంద్రంలో మామూలు విషయమై పోయింది.

**సిండికేట్‌గా ఏర్పడిన నిర్వాహకులు :** వ్యాధి నిర్ధారణ కోసం వెళ్తే గతంలో ఒక్కో దయాగ్నోస్టిక్, ల్యాబ్ కేంద్రంలో అక్కడ ఉన్న వైద్య పరికరాల నైపుణ్యతను బట్టి ఈ ధరలు ఉండేవి. ఈ నేపథ్యంలో తక్కువ ఫీజులు తీసుకునే దయాగ్నోస్టిక్, ల్యాబ్ కేంద్రాలకు రోగులు ఎక్కువగా వెళ్లేవారు.గత కొన్ని నెలలుగా ఇప్పుడు ఎక్కడ చూసినా ఒకే రకమైన ఫీజులు తీసుకుంటున్నారు. అన్ని దయాగ్నోస్టిక్, ల్యాబ్ కేంద్రాల్లో అసోసియేషన్ పేరుతో బోర్డులు వెలిశాయి. వాటి ప్రకారమే వ్యాధి నిర్ధారణకు ఫీజులు తీసుకుంటున్నామని నిర్వాహకులు గట్టిగా వాదిస్తున్నారు.ఫీజుల వసూలుకు ఒక నిబద్ధత, నియంత్రణ అనేది లేకుండా పోయింది. ఈ విషయంలో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందుతున్నా ఈ సెంటర్లను నియంత్రించే అధికారం తమకు లేదని వారు చేతులెత్తేసే పరిస్థితి కనిపిస్తోంది. దీంతో అసోసియేషన్ పేరుతో సిండికేట్‌గా ఏర్పడి రోగులను నిలువు దోపిడీ చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.చట్టంలో లొసుగులను ఆసరా చేసుకుని అడ్డగోలుగా దోస్తున్నారని, నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

**రోగులతో వైద్యుల చెలగాటం? :** ప్రైవేట్ దయాగ్నోస్టిక్ సెంటర్ల దోపిడీకి తోడు వైద్యులు రోగులతో చెలగాటమాడుతున్నారు.తక్కువ ధర ఉన్న సెంటర్లకు వెళ్లి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుంటే ఆ ఫలితాలను రెఫర్ చేసిన వైద్యులు అంగీకరించడం లేదు. రక్త, మూత్ర పరీక్షలు సదరు ప్రైవేట్ దవాఖానలకు అనుబంధంగానే ఎక్కువగా నిర్వహిస్తుంటారు. చిన్న చిన్న స్కానింగ్‌లు కూడా కొన్ని దవాఖానల్లో అందుబాటులో ఉన్నాయి. ఇప్పుడు దయాగ్నోస్టిక్, ల్యాబ్ సెంటర్లను చూసి వీళ్లు కూడా నిర్ధారణ పరీక్షల ఫీజులు అడ్డగోలుగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాకుండా డాక్టర్లకు దయాగ్నోస్టిక్, ల్యాబ్ సెంటర్లకు విడదీయరాని కమీషన్ల బంధం ఉందనేది జగమెరిగిన సత్యం. ఫలానా దయాగ్నోస్టిక్, ల్యాబ్ సెంటర్‌కే వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని కొందరు వైద్యులు రోగులకు ఆర్డర్లు వేస్తుంటారు. వారు చెప్పినట్లు వినక ఇతర సెంటర్లకు వెళ్తే వ్యాధి నిర్ధారణ సరిగా లేదని వంకలు పెట్టడం వనపర్తి లో పరిపాటిగా మారింది. వ్యాధి నిర్ధారణ ఎలా ఉన్నా ఫరావా లేదు.. తమకు కమీషన్లు వస్తే చాలనుకునే వైద్యులు కోకొల్లలు..

**వీళ్లకెలా సాధ్యం? :** జిల్లాలో మొత్తం 79 దయాగ్నోస్టిక్,ల్యాబ్ సెంటర్లు ఉన్నాయి.సేవా భావం కంటే వ్యాపార కోణంలోనే ఇవి పనిచేస్తున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్స్రే, సిటీ స్కానింగ్ లు ఉన్నప్పటికి కొందరు ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు మాత్రం ప్రైవేట్ దయాగ్నోస్టిక్,ల్యాబ్ సెంటర్లకు రేపర్ చేస్తున్నారు. ఇదే ఆదునుగా భావించి ప్రైవేట్ కేంద్రాల్లో బ్రెయిన్ సిటీ స్కానింగ్ కు రూ.2వేలు తీసుకుంటున్నారు. చాటి సిటీ స్కానింగ్ కు రూ.3 వేలు,ఎక్స్రేకు రూ. 500నుంచి 600లు వసూలు చేస్తున్నారు.ఇలా ప్రతి దానిపై అధిక ఫీజు వసూలు చేస్తున్నతీరు ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

**రేడియాలజస్ట్ లేక ప్రైవేట్ కేంద్రాలకు పరుగులు :** జిల్లా కేంద్రంలోని ఎంసీఎచ్ ప్రభుత్వ ఆసుపత్రి పక్కన సిటీ స్కానింగ్ ఏర్పాటు చేశారు. కానీ రేడియాలజస్ట్ లేకపోవడంతో ప్రైవేట్ కేంద్రాలకు రోగులు పరుగులు పెడుతున్నారు. డాక్టర్లు చెప్పిన సూచనల మేరకు ప్రైవేట్ కేంద్రాలను ఆశ్రయించక తప్పడం లేదు. ఇదే అదునుగా భావించి ప్రైవేట్ సెంటర్ల నిర్వాహకులు అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు. దీనిపై డీ ఎంఎచ్ఓ. సాయి నాథ్ రెడ్డిని వివరణ కోరగా.. నిబంధనల మేరకు ఫిజులు వసూలు చేయాలి. లేకుంటే చర్యలు తప్పవు.

## నామినేషన్ల స్వీకరణ సమర్ధవంతంగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. తెలకపల్లి మండలంలోని 7 క్లస్టర్లలో 28 గ్రామ పంచాయతీల్లో 28 సర్పంచ్ ఎన్నికలు,260 వార్డులకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేలా అన్ని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పక్కగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, శనివారంతో మొదటి విడత ఎన్నికలకు ముగియనున్న నామినేషన్ల ప్రక్రియ అనంతరం నామినేషన్ల పరిశీలన కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన పారదర్శకమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత పోలీసుల దేనని జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బందికి సూచించారు. ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరిగేలా పని చేయాలని పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛిత పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు పారదర్శకమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రతి సిబ్బందిపైన ఉందని పేర్కొన్నారు. ఎన్నికల్లో శాంతి భద్రతలను కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. ఎన్నికల ప్రక్రియను భంగ పరచాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, పెట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీంలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, అనైతిక ప్రలోభాలు వంటి తప్పిదాలు ఎక్కడైనా గమనిస్తే వెంటనే పోలీసులకు



సమాచారం అందించాలని ప్రజలకు ఎస్పి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జాకీర్ అలీ, ఎంపీడీవో తరుణ్, ఎంపీఓ వెంకటేష్, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ఎస్సై నరేష్, కోటేశ్వరరావు, ఆయా గ్రామ పంచాయతీల రిటర్నింగ్ అధికారులు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రాక కోసం స్థలాల పరిశీలన



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** పట్టణానికి డిసెంబర్ 1న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డివస్తున్నందున హెలిప్యాడ్ స్థలాన్ని, ప్రారంభోత్సవ స్థలాలను పరిశీలించినట్లు ఆత్మకూరు ఎస్సై జయన్న తెలిపారు. ఈ సందర్భంగా జాతర మైదానం నందు హెలిప్యాడ్ స్థలం మరియు బీజేపీ క్యాంపునందు 50 పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవ స్థలాన్ని మరియు జూరాల ప్రాజెక్టు దగ్గర నూతన వంతెన శంకుస్థాపన స్థలాలను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి భద్రతకు పూర్తి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి ,ఆర్ఐ అప్పలనాయుడు, ఎంటిఓఎం శ్రీనివాసులు,ఆత్మకూరు సిఐ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శరీర ధానంతో సమాజానికి గొప్ప సందేశం : జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** వనపర్తి టౌన్ బసవన్న గడ్డకు చెందిన రైల్వే శాఖ రిటైర్డ్ ఉద్యోగి చీర్ల రాంచందర్ ఆనారోగ్యతో మరణించారు. చనిపోయిన తన శరీరం పది మందికి ఉపయోగపడాలనే తన చివరి కోరిక మేరకు, కుమారుడు శ్రీధర్, కుటుంబ సభ్యులు చీర్ల రాంచందర్ మృతు దేహాన్ని మెడికల్ కాలేజీ అప్పజెప్పారు. వనపర్తి సాహితీ కళా వేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. రాంచందర్ చనిపోయిన తన శరీరం మెడికల్ కాలేజీ అప్పగించాలన్న గొప్ప సందేశాన్ని సమాజానికి ఇచ్చాడని అన్నారు.అన్నీ దానాల కన్నా అవయవ దానం చేయడం గొప్ప విషయం అని కుటుంబ సభ్యులను శంకర్ గౌడ్ అభినందించారు. రాంచందర్ కుటుంబాన్ని సమాజం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గోపాల్‌పేట ఎంఈఓ. చంద్రశేఖర్, జిహెచ్ఎం. గణేష్ కుమార్, గంధం నాగరాజు, బండారు శ్రీనివాస్, శ్రీధర్, భాస్కర్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో విద్యార్థుల అద్భుత విజయం



**కోడేరు, సూర్య న్యూస్:** ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగిన 69వ ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి ఆటలలో కోడేరు మండలానికి చెందిన విద్యార్థిని %–%విద్యార్థినులు ఎస్‌జిఎఫ్‌గేమ్స్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి, జిల్లా స్థాయి పోటీల్లో ఖో–ఖో, వాలీబాల్, కబడ్డీ క్రీడల్లో 2వ బహుమతులను గెలుచుకొని ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి భాస్కర్ శర్మ వారిని అభినందించి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ మండల సెక్రటరీ రమేష్, పిడి మహేష్, పిఈటి శివలీల తదితరులు పాల్గొన్నారు.

## నేడు పేటలో దివ్యాంగులకు ఆటల పోటీలు : అదనపు కలెక్టర్ గంగ్వార్

**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 29న ఉద యం 9 గంటలకు జిల్లాకేంద్రంలోని మినీ స్టేడి యంలో జిల్లాకు చెందిన దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్ తెలిపారు. జూనియర్, సీనియర్ విభాగాలలో జిల్లా స్థాయి ఆటల పోటీలు క్యారమ్స్, చెస్, షాట్ పుట్, రన్నింగ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన వారిని హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. నేటి ఈ జిల్లా స్థాయి ఆటల పోటీలకు దివ్యాం గులు శారీరక, అంధ, బధిర దివ్యాంగుల కోసం పని చేసే స్వచ్ఛంద సంస్థలు, దివ్యాం గుల సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆట ల పోటీలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సర్టిఫికెట్ల సేకరణలో అభ్యర్థులు నిమగ్నం

### - కిటకిటలాడుతున్న కార్యాలయాలు
### - ముహూర్తాలు చూసుకుంటున్న నేతలు



**లింగాల, సూర్య న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్న అభ్యర్థులు అవసరమైన సర్టిఫికెట్లను సమకూర్చుకోవడంలో నిమగ్నమయ్యారు. వారి అనుచరులతో కలిసి తహసిల్దార్, గ్రామపంచాయతీ కార్యాలయాలు, మీసేవ కేంద్రాలు, జిరాక్స్ సెంటర్లు కిటకిటలాడుతున్నాయి. లింగాల మండలంలో మూడవ విడతలో జరిగే ఎన్నికల కోసం డిసెంబర్ 3న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదలు కోబోతున్నది. వచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోవద్దనే ఉద్దేశ్యంతో నాయకులు నామినేషన్లు దాఖలు సమయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వ్యవహరించిన తమ అభ్యర్థిత్వాలు కోల్పోయే ప్రమాదం ఉండటంతో తగు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ఈ విషయాల గురించి అవగాహన లేకపోవడంతో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న వారు,వారి అనుచరులు ధ్రువీకరణ పత్రాలను పొందడం కోసం అనేక తంటాలు పడుతున్నారు. అన్ని రకాల సర్టిఫికెట్లను జతచేసి నామినేషన్లు దాఖలు చేసేందుకు నాయకులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రిజర్వు స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు విధిగా కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుంది కాబట్టి మీసేవ, తాసిల్దార్ కార్యాలయాల చుట్టూ ప్రదర్శన చేస్తూ హైరానా పడుతున్నారు.వెంటనే ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని తహసిల్దార్ పై ఒత్తిడి తెస్తున్నారు.ఒకటి, రెండు రోజులు ఆలస్యమైన నామినేషన్లు పకడ్బందీగా దాఖలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. పలువురు నాయకులు తమ పార్టీలు మద్దతు తెలుపుతున్న అభ్యర్థుల నామినేషన్ల దాఖలుకు మూహుర్తాలను పరిశీలిస్తున్నారు. ఇందుకోసం వేద పండితులను సంప్రదించి మూహుర్తాలను ఖరారు. చేసుకుంటున్నారు. ఏది ఏమైనా గ్రామాలలో పంచాయతీ ఎన్నికల సందడితో కోలాహలంగా మారింది.

# నిబంధనల ప్రకారం మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### - అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** వరిధాన్యం కొనుగోలుకేంద్రాల్లో ఎఫ్.ఏ.క్యూ ( ఫెయిర్ యావరేజ్ క్వాలిటీ) నిబంధనల ప్రకారం మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ శుక్రవారం పానుగల్ మండల పరిధిలోని ఐకెపి వరి కొనుగోలు కేంద్రం, వ్యవసాయ మార్కెట్ కమిటీ గోడౌన్ కు పర్యటించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎఫ్.ఏ.క్యూ (%ఖీూూ%) నిబంధనల ప్రకారం మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. అన్ని రిజిస్టర్లను సరిగా నిర్వహిం చాలని, కొనుగోలులో ముందుగా వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే, ట్యాగ్ చేయబడిన మిల్లుకు తరలించాలని ఆదేశించారు.ఆ తర్వాత, కొత్తపేట గోడౌన్‌కు వెళ్లి, సీఎంఆర్ (%జవీ=%) కింద మిల్లుల నుంచి డెలివరీ అయిన బియ్యం నిల్వలను పరిశీలించారు. నాణ్యత, నిల్వ విధానాలపై అధికారులకు సూచనలు చేశారు. అంతకు ముందు, పానుగల్లు మార్కెట్ కమిటీ (%ూవీజ%) గోడౌన్‌ను సందర్శించి, కొత్తగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేయడానికి అందుబాటులో ఉన్న ఖాళీ స్థలం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్‌తో పాటు, పానుగల్ తహసీల్దార్, జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, డి ఎం జగన్ మోహన్ పాల్గొన్నారు.



# తెలంగాణ జనసేనపార్టీ విస్తృత స్థాయి సమావేశం

### - డాక్టర్ మణికంఠ గౌడ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** శనివారం జనసేనపార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర నాయకుల ఆదేశాలమేరకు ఉమ్మడి పదిజిల్లాల నాయకులతో తెలంగాణలో జరగబోయే స్థానిక ఎన్నికల సన్నదం కోసం తెలంగాణలో కూడా వార్డ్ మెంబెర్ సర్పంచ్ జడ్పీటీసీ ఎంపీటీసీ మున్సిపల్ కార్పొరేషన్ హైదరాబాద్ జిహెచ్ఎంసి ఎన్నికలలో తెలంగాణ జనసేనపార్టీ పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని మరియు క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం, క్రియాశీల సభత్వం పెంచాలని ప్రతి గ్రామంలో జనసైనికులు ఉన్నారని వారిని ఏకంచేసేవిదంగాప్రణాళిక రచించాలని అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్ర నాయకత్వాన్ని ఆదేశించడం జరిగిందనీ డాక్టర్ మణికంఠ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో జరగబోయే పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి రాష్ట్రావ్యాప్తంగా పెద్ద ఎత్తున అన్ని జిల్లాల ఇంచార్జ్లు మండల అధ్యక్షులు క్రియా వాలంటీర్‌లు జనసైనికులు నారాయణ పేట జిల్లా నుండి పెద్దఎత్తున తరలిరావాలని అదేవిధంగా అన్ని నియోజకవర్గాల నుండి జనసేన పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలనిడాక్టర్ మణికంఠ గౌడ్ పిలుపునిచ్చారు. హనుమంతు,ఎండీ షోఫీ,రామన్ గౌడ్,గౌడి బాల్ రెడ్డి, శివప్రసాద్, భీంశేన్, భీమేష్, పరుశురాం, ఉమేష్, శివ, గౌడి రవీందర్ రెడ్డి, దేశ పీకే ప్రవీణ్,పవన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# దశ దిశ మార్చిన కేసీఆర్ దీక్షా దివాస్

### - నేడు జరగబోయే దీక్ష దివాస్‌ను విజయవంతం చేద్దాం
### - బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి.వాకిటిశ్రీధర్

**సూర్య, వనపర్తి ప్రతినిధి:** కేసీఆర్ దీక్షాదివాస్ తెలంగాణ దశదిశ మార్చిదని, వనపర్తిలోజరగబోయే దీక్ష దివాస్‌ను విజయవంత%శీ% చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటిశ్రీధర్ అన్నారు.మాజీ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్య%శీ%లో దీక్షా దివాస్ కార్యక్రమం శనివారం () మధ్యాహ్నం 3.00గంటలకు జరగనుందని,కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఆర్.టి.సి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులను శుక్రవారం బస్ స్టాండ్ నందు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవన్ నందు వాకిటి.శ్రీధర్ కలసి కార్యక్రమానికి హాజరై సహకరించగలరు విజ్ఞప్తి చేశారు. సందర్భంగా వాకిటిశ్రీధర్ మాట్లాడుతూ 11రోజులు తెలంగాణ నలుదిశలను ఏకం చేసిందని,కేసిఆర్ శవయాత్రనో... తెలంగాణ జైత్రయాత్రనో అని గర్జించే ధైర్యం ప్రజలకు కల్పించి రాష్టం సాధించిన ఘనత కేసీఆర్ గారిదేనని అన్నారు. 10ఏండ్ల కేసీఆర్ సుపరిపాలన గురించి ప్రజలకు,నవ యువకులకు తెలిపే విధంగా వేడుకలు ఉంటాయని సీనియర్ సిటిజన్స్‌గా మీరు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో నందిమల్ల.అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి, జానంపేట. శ్రీనివాసులు,చిట్యాల రాము పాల్గొన్నారు.



## ఉమ్మడి జిల్లా జట్టుకు విద్యార్థుల ఎంపిక



**కోస్గి సూర్య న్యూస్:** ఈ నెల 29, 30, 31లలో మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల్ లో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే అండర్ 17 రగ్బీ రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సర్జఖాన్ పేట పాఠశాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థిని చందన మరియు 9 వ తరగతి విద్యార్థి రాజు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకృష్ణ గౌడ్ శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, జాతీయస్థాయి పోటీలకు ఎంపికజరిగే విధంగా ప్రతిభ కనపరచాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. క్రీడలలో మెళకువలు నేర్పించిన వ్యాయమ ఉపాధ్యాయుడు నర్సింహ్మ, ఉమామహేశ్వర రెడ్డి తదితరులు అభినందించారు.

## కొక్కో టోర్నమెంట్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన కృష్ణవేణి



**కోయిల్ కొండ సూర్య న్యూస్** :నాగర్ కర్నూలు జిల్లాలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జూనియర్స్ కోకో బాలికల జట్టులో జడ్.పి.హెచ్.ఎస్ కోయిలకొండ విద్యార్థిని కృష్ణవేణి రాష్ట్రస్థాయికి ఎంపికైందని పిడి మొగులాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ టోర్నమెంట్ మెదక్ జిల్లాలోని పటాన్చెరు మైత్రి గ్రౌండ్లో జరిగే రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో పాల్గొంటుందని తెలియజేశారు. ఎంపికైన క్రీడాకారిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటాజీ, ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు అభినందించారని పిడి తెలిపారు.

## నామినేషన్ల స్వీకరణకు ఎనిమిది కేంద్రాలు : ఎంపీడీవో చంద్రశేఖర్



**లింగాల, సూర్య న్యూస్:** మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా సాగడానికి పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. మండలంలో మూడో విడతలో జరిగే ఎన్నికల్లో భాగంగా గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యుల నామినేషన్ స్వీకరణకు సంబంధించిన ఎన్నికల సామాగ్రిని శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పరిశీలించారు. మండలంలోని 23 గ్రామపంచాయతీలకు 8 క్లస్టర్లను విభజించి డిసెంబర్ 3 నుండి నామినేషన్లను స్వీకరించనున్నట్లు వెల్లడించారు. లింగాలక్లస్టర్లో లింగాల, పద్మనపల్లి గ్రామపంచాయతీల నుండి నామినేషన్లు స్వీకరిస్తారు. అదేవిధంగా సురాపురం క్లస్టర్లో సురాపూర్, మగ్దుంపూర్, కొత్తకుంట పల్లి జీపీలు కాగా అంబటిపల్లి క్లస్టర్ నందు అంబటిపల్లి, కేసీ తాండ, అవుసలికుంట, శాయిన్ పేట గ్రామపంచాయతీలు ఉన్నాయి. రాయవరం క్లస్టర్ లో దారారం, క్యాంప్ రాయవరం, రాయవరం జీపీలు ఉన్నాయి. అప్పాయి పల్లి క్లస్టర్లో అప్పాయిపల్లి, ఎం సి తండా, శ్రీరంగాపురం చెన్నంపల్లి గ్రామపంచాయతీలు ఉండగా రాంపూర్ క్లస్టర్ లో బాకారం, రాంపూర్, వల్లభాపూర్ గ్రామపంచాయతీలు ఉన్నాయి. కోమటికుంట క్లస్టర్లో కోమటికుంట, దత్తారం, జిలుగుపల్లి గ్రామపంచాయతీలు ఉన్నాయి. అప్పాపూర్ పెంట క్లస్టర్ నందు అప్పాపూర్ పెంటను ఏర్పాటు చేశారు. ఆయా క్లస్టర్లను వాటికి సంబంధించిన గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులకు పోటీచేసే అభ్యర్థుల నుండి స్టేజ్ వన్ క్లస్టర్ అధికారులు నామినేషన్ల స్వీకరించనున్నట్లు తెలిపారు.

## రెండవ రోజు 32 సర్పంచు అభ్యర్థులు నామినేషన్ల దాఖలు

### - 28వార్డు సభ్యుల అభ్యర్థులు నామినేషన్లు

**కల్వకుర్తి సూర్యన్యూస్:** కల్వకుర్తిమండలపరిధిలోని 24 గ్రామ పంచాయతీలకు గాను 8 సెక్టార్లలో రెండవ రోజు శుక్రవారం 32 గ్రామ సర్పంచుల అభ్యర్థులు, 214 వార్డు సభ్యులకు గాను 28 వార్డు సభ్యుల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని ఎంపీడీవో వెంకట్రాములు తెలిపారు. నామినేషన్లకు చివరి తేదీ ఈ నెల 29 శనివారం సాయంత్రం ఐదు గంటల లోపు నామినేషన్ల ప్రక్రియ ఉంటుందని ఎంపీడీవో పేర్కొన్నారు.

## విద్యార్థులు సైన్స్‌ను అందిపుచ్చుకుని కొత్త ఆలోచనలకు పదును పెట్టాలి

- సైన్స్ ద్వారానే ప్రకృతిలో దాగి ఉన్న నిజాలు తెలుసుకోగలం
- చిట్యాల గురుకుల పాఠశాలలో ఘనంగా జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన
- హాజరైన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**సూర్య, వనపర్తి ప్రతినిధి:** రోజురోజుకు సాంకేతికపరంగా అనేక మార్పులు వస్తున్నాయని, వాటికి అనుగుణంగా విద్యార్థులు సైన్స్ ను అందిపుచ్చుకుని కొత్త ఆలోచనలకు పదును పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం వనపర్తి మండలం చిట్యాలలో ఉన్న ప్రభుత్వ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025-26, ఇన్‌స్పైర్ అవార్డ్స్ 2024-25 కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో విద్యార్థుల్లో లాజికల్ థింకింగ్ పెంచడం కోసం సైన్స్ ఉపాధ్యాయుల ద్వారా ప్రత్యేకంగా పుస్తకాన్ని రూపొందించారు.ఈ సందర్భంగా ఆ పుస్తకాన్ని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.అనంతరం వైజ్ఞానిక ప్రదర్శనలను కలెక్టర్ ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమానికి 150 పాఠశాలల నుండి విద్యార్థులు హాజరవుతున్నారు. మొత్తం 270 వైజ్ఞానిక ప్రజలు ఇక్కడ ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచి కొత్త కొత్త ఆలోచనలపై దృష్టి సారించి సాంకేతిక రంగంలో ఎదగాలన్నారు. రోజురోజుకు సాంకేతిక పరంగా అనేక మార్పులు వస్తున్నాయని, వాటికి అనుగుణంగా కొత్త ఆలోచనలకు పదును పెట్టాలన్నారు. సైన్స్ అంటేనే నిజం అని, సైన్స్ ద్వారా ప్రపంచంలో ప్రకృతిలో దాగి ఉన్న నిజాలను తెలుసుకోవచ్చని చెప్పారు.సైన్స్ ను అలవర్చుకుంటే జీవితంలో ముందుకు వెళ్ళగలమని చెప్పారు. మనం ఇక్కడి నుండే ఇతర గ్రహాల పైన డ్రోన్లను ఆపరేట్ చేయగలుగుతున్నామని,అంతగా సాంకేతికత అభివృద్ధి చెందిందని తెలిపారు.సైన్స్ పై ఆసక్తి పెట్టి విద్యార్థులు పరిశోధనాత్మక విధానంలో ప్రతి విషయాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు.సమాజంలోని సమస్యల పరిష్కారానికి మార్గం సైన్స్ చూపిస్తుందని, అది సృజనాత్మక ఆలోచనలతోనే సాధ్యమవుతుందని కలెక్టర్ అన్నారు.సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతుందని,ఈ నేపథ్యంలో కొత్త ఆవిష్కరణల ద్వారా ప్రతీ రంగం అభివృద్ధి అంచెలంచెలుగా జరుగుతుందన్నారు.ప్రపంచం ఆధునిక సాంకేతికత వైపు పరుగెడుతుందని, విద్యార్థులు సైన్స్‌లో ప్రతీ అంశాన్ని క్షుణంగా అధ్యయనం చేసి తెలుసుకోవాలని సూచించారు.కలెక్టర్ విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్‌ను పరిశీలించి వాటికి సంబంధించి ప్రశ్నలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యాశాఖ కోసం కలెక్టర్ చేస్తున్న కృషిని వివరిస్తూచేస్తున్న కృషిని వివరిస్తూ విద్యాశాఖ వివరిస్తూ అధికారులు కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, జిసిడిఓ శుభ లక్ష్మి, చిట్యాల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ప్రశాంతి, ఇతర విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐజలో ప్రభుత్వ స్థలం కబ్జా యత్నం : మున్సిపల్ కార్యాలయం ఎదుట మహిళల ధర్నా





**ఐజ సూర్య న్యూస్ :** ఐజ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో గత 60 సంవత్సరాలుగా ఉన్న సామూహిక మరుగుదొడ్ల స్థలాన్ని కొందరు అక్రమార్కులు కబ్జా చేసేందుకు ప్రయత్నించడంపై స్థానిక మహిళలు, కాలనీవాసులు పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం పెద్ద సంఖ్యలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సుమారు ఎనిమిది సామూహిక మరుగుదొడ్లు ఉన్న స్థలాన్ని అక్రమార్కులు పడగొట్టి, ఆ స్థలం తమదంటూ బెదిరింపులకు పాల్పడ్డారని కాలనీవాసులు ఆరోపించారు. అంతేకాక, ఆ స్థలానికి తమకు ఇంటి నంబర్లు కూడా ఉన్నాయని వారు వాదించినట్లు తెలిపారు. దీంతో ఆగ్రహించిన మహిళలు, యువకులు వెంటనే మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని ధర్నాకు దిగారు.గత 60 సంవత్సరాలుగా ప్రభుత్వం నిర్మించిన మరుగుదొడ్లు ప్రభుత్వానికే చెందుతాయని, అలాంటి స్థలాలకు అధికారులు అసెస్మెంట్ నెంబర్లు ఎలా కేటాయించారని కాలనీవాసులు కమిషనర్‌ను నిలదీశారు. కొందరు అక్రమార్కులు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని ఇంటి నంబర్లు తీసుకుంటుంటే అధికారులు సహకరించడం అన్యాయమని వారు మండిపడ్డారు. దీనిపై కఠిన చర్యలు తీసుకుంటేనే ధర్నా విరమిస్తామని వారు భీష్మించుకొని కూర్చున్నారు. ఆందోళనకారుల వద్దకు వచ్చిన మున్సిపల్ కమిషనర్ సైదులు ఈ విషయంపై స్పందించారు. ప్రభుత్వ స్థలాలను ఎవరు ఆక్రమించినా చర్యలు తీసుకుంటామని, వారిపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు.ముందుగా గంటలోపు సామూహిక మరుగుదొడ్ల స్థలానికి బౌండరీ (హద్దు) వేయిస్తామని తెలిపారు.త్వరలోనే అదే స్థలంలో రూ. 20 లక్షలతో అధునాతన మరుగుదొడ్లు నిర్మించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. అక్రమార్కులకు ఇచ్చిన అసెస్మెంట్ నంబర్లను కూడా వెంటనే రద్దు (డిలీట్) చేస్తానని కాలనీవాసులకు హామీ ఇవ్వడంతో, వారు తమ ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు మాజీ కౌన్సిలర్ దేవరాజు, నాయకులు యోబు, మైనర్ బాబుతో పాటు కాలనీ మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల పరిశీలన

- రైతులకు వేగవంతమైన చెల్లింపులపై సూచనలు చేసిన జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్





**కోస్గి సూర్య న్యూస్:** వరి కొనుగోలు కేంద్రాలలో రైతులకు వేగవంతమైన చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ అన్నారు.శుక్రవారం కోస్గి మండలం చెన్నారం, ముక్తిపాడ్ గ్రామాల వద్ద ఎఫ్‌పిఓ ద్వారా నిర్వహించబడుతున్న వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి, కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన కేంద్రాలలో కొనుగోలు జరుగుతున్న విధానం, రికార్డు నిర్వహణ, రైతులకు చెల్లింపులు, తేమ శాతం పరిశీలన తదితర అంశాల పైన సమీక్ష నిర్వహించారు. సక్రమంగా ధాన్యం కొనుగోలు జరగడంతో పాటు ప్రభుత్వం సూచించిన కొనుగోలు నియమాల ప్రకారం వరి స్వీకరణ కొనసాగించాలని ఆదేశించారు. రైతులకు అడ్డంకులు లేకుండా కొనుగోలు సజావుగా కొనసాగాలని సూచించారు. కొనుగోలు సమయంలో ప్రతి లావాదేవీని రిజిస్టర్లలో సంపూర్ణంగా నమోదు చేయాల సమయానికి పూర్తి చేసి వ్యవస్థలో అప్డేట్ చేయాలని అన్నారు. రైతులు తీసుకొచ్చే వరి పంటపై ప్రమాణాలు పాటించి కొనుగోలు చేయాలని, రైతులకు ధాన్యం బకాయిలు లేకుండా, చెల్లింపులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తేమ శాతం,దుమ్ము,మిశ్రమ ధాన్యం స్థాయిలను ప్రమాణాల ప్రకారం పరిశీలించాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో ఉన్న రైతులతో మాట్లాడి, ప్రస్తుత కొనుగోలు పరిస్థితులు, ధరలు, ప్రమాణాలపై అవగాహన కలిగి ఉన్నారా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.అదే విదంగా ముక్తిపాడ్ గ్రామంలో విత్తన శుద్ధి,పంట నిర్వహణ పద్దతులు,జాగ్రత్తల పట్ల రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కోస్గి మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఏఈఓ లు ప్రతినిధులు, మరియు రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల జిల్లా స్థాయి క్రీడ మహోత్సవం ప్రారంభం



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం 2025- పురస్కరించుకుని శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో స్టేడియం గ్రౌండ్ నందు జిల్లా స్థాయి క్రీడా మహోత్సవం నిర్వహించారు. జిల్లా క్రీడలు,యువజన అధికారి శ్రీనివాస్,జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా బేగంలు, దివ్యాంగ క్రీడా సంఘాలు జెండా ఊపి ప్రారంభించారు. 18 సంవత్సరముల లోపు పిల్లలకు (జూనియర్స్) మరియు 18-54 సంవత్సరములలోపు (సేనియర్స్)కి షాట్ పుట్, రన్ని%శీ%గ్ ,చెస్ ,క్యారమ్స్ ఆటలు నిర్వహిచడం జరిగింది. ఈ ఆటల పోటీలలో జిల్లాలోని అన్ని మండలాలు మరియు గ్రామాల నుండి దివ్యాగులు అధిక సంఖ్యలో ఉత్సాహ%శీ%గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి యస్ జరీనా బేగం విజయవంతం చేశారు.

## విద్యార్థులు సోషల్ వర్క్ విద్యను ఎంచుకోవడము అభినందనీయం



**మహబూబ్‌నగర్ పియు సూర్యన్యూస్:** శుక్రవారం పాలమూరు విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ మొదటి సంవత్సరము విద్యార్థిని విద్యారులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం గాలెన్న ఆధ్వర్యంలో టచ్ స్వచ్ఛంద సంస్థను సందర్శించారు. టచ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వినయ్ సోషల్ వర్క్ విద్యార్థులు గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలు వారి యొక్క సమస్యలు వారే పరిష్కరించుకునే విధంగా చైతన్య పరచాలని సూచించారు .గ్రామాలలో బాల్య వివాహాలు, బడి మానేసిన పిల్లలు, మూఢనమ్మకాలు అధికంగా ఉన్నాయన్నారు .వీటిని నిర్మూలన సోషల్ వర్క్ విద్యార్థులైన మీరే పరిష్కార మార్గాలు చూపే బాధ్యత మీ మీదనే ఉందని అన్నారు. టచ్ స్వచ్ఛంద సంస్థ తల్లిదండ్రులు లేనటువంటి పిల్లలకు ఒక దిక్సూచి లాగా ఉపయోగ పడుతుందని ఇక్కడికి వచ్చినటువంటి తల్లిదండ్రులు లేనటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఉచిత వసతి మరియు ఉచిత చదువు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ డబ్ల్యూ మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు కావలి శ్రీకాంత్, భరత్ బాబు, ఏశివ, పరుశరాముడు, మహానంది, అశోక్, అంబిక, ఈశ్వరి, రత్నకుమారి, భవాని, ఎండి ఆఫ్రిన్ పాల్గొన్నారు.

## పత్తి పంట కొనుగోలుపై రైతులకు సూచనలు



**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ శుక్రవారం మిడ్జిల్ మండలం రాణిపేట గ్రామంలో గల పత్తి మిల్లును సందర్శించారు. అక్కడ రైతులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సీసీఐ లో పత్తి అమ్ముకొనుటకు ఎకరాకు 7 క్వింటాలు అనుమతి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ చొరవతో 7 క్వింటాల్‌ల కన్నాఅధికంగా దిగుబడి వచ్చినట్లయితే అ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర ఎంతైతే దిగుబడి వచ్చినదో అంతకు "దిగుబడి పత్రం"ను తీసుకొని సీసీఐలో తమపత్తి పంటను అమ్ముకోవచ్చని అని అదనపు కలెక్టర్ రెవెన్యూ రైతులకు వివరించడం జరిగింది.

# శ్రీ తిమ్మప్ప స్వామి సేవలో పీఠాధిపతులు

### - ఘనంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలు



**మల్దకల్ సూర్య న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో వివిధ మఠాల పీఠాధిపతులు హాజరై శ్రీ తిమ్మప్పస్వామి సేవలో తన్మయులవుతూ భక్తులకు ఆశీస్సులు అందజేస్తున్నారు. ఈనెల 25 నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలలో మొదటి రోజు మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీ శుభూదేంద్ర తీర్థులు పాల్గొని బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. రెండవ రోజు విద్యాసింధు మాధవ తీర్థులు, హరిద్వార్ శ్రీ భైరవి అమ్మవారు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. మూడవరోజు సోది వాది రాజమఠం పీఠాధిపతులు శ్రీ విశ్వ వల్లభ తీర్థులు దేవాలయానికి వచ్చి స్వామివారికి పూజలు నిర్వహించి మల్దకల్ క్షేత్ర మహిమ గురించి వివరించారు. దేవాలయానికి రానున్న ఉడిపి పలిమార్ మఠాధిపతులు మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయానికి నాలుగవ రోజు శుక్రవారం సాయంత్రం శ్రీ విద్యాధీశ తీర్థ స్వామి, విద్యా రాజేశ్వర తీర్థ శ్రీపాదుల వారు విచ్చేయనున్నారు. శనివారం జరిగే కార్యక్రమంలో విద్యా మాన్య విద్యా వేద పాఠశాలను కావేరీ భాయ్ సేతు రామారావు స్మారకార్థం వారి కుమారుడు పట్వారి ప్రహ్లాద రావు పద్మావతి సొంత







పట్టా స్థలంలో భవనం నిర్మించి రామ లక్ష్మణ సీత ఆంజనేయ స్వామి సమేతంగా, కృష్ణా రుక్మిణి పద్మావతి విగ్రహ దాతలచే సేకరించి స్వామీజీకి భవనం పూర్తిగా స్వాధీనపరచడం జరుగుతుంది. విగ్రహ దాతలు మల్దకల్ పి అరవిందరావు విజయమ్మ, గద్వాల గోవిందరావు సావిత్ర భాయ్ దంపతులు ఇవ్వడం జరిగింది. రమేష్ ఆచారి ఆధ్వర్యంలో దాతలచే సేకరించిన శిలా ప్రహరీ నిర్మాణానికి పశ్చిమ శిలా ద్వారం స్వామి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుంది. వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు స్వగృహంలో శ్రీ మూలరాముల పూజలు చెరిపి తీర్థం ప్రసాదాలు భక్తులకు అందజేయబడతాయని వారు తెలిపారు.

# హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ చేసిన తహసీల్దార్ జ్యోతి





**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ తహసీల్దార్ జ్యోతి తన విశాల హృదయాన్ని చాటు కున్నారు. చలి కాలం తీవ్రమ వుతున్న నేపథ్యం లో, ఐజ ఎస్సీ హాస్టల్‌లోని విద్యార్థులకు స్వయంగా దుప్పట్లు (బెడ్‌షీట్స్) మరియు స్వెటర్లను పంపిణీ చేసి తన సేవా దృక్పథాన్ని ప్రదర్శించారు. ఆమె కేవలం అధికారిక బాధ్యతకే పరిమితం కాకుండా, విద్యార్థుల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులు ఈ చలికాలంలో అనారోగ్యాల బారిన పడకుండా, వెచ్చగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ హాస్టల్‌లో ఉన్నప్పటికీ, విద్యార్థులకు ఏ చిన్న ఇబ్బంది కలిగినా అధికారులు మానవతా దృక్పథంతో స్పందించాల్సిన అవసరం ఉందని తెలిపారు.తహసీల్దార్ జ్యోతి ఈ మంచి మనస్సును, సేవా దృక్పథాన్ని పలువురు కొనియాడారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఆమె చూపిన శ్రద్ధ అభినందనీయం అన్నారు. విద్యార్థులు కూడా తమకు అందించిన దుప్పట్లు, స్వెటర్ల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, ఎస్సీ హాస్టల్ వార్డెన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా చూడాలి

### - ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్





**నాగర్‌కర్నూల్, సూర్య న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ సందర్భంగా తెలకపల్లి మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి, తెలకపల్లి క్లస్టర్లలో కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్ కలెక్టర్ బాదావత్‌సంతోష్‌తో కలిసితెలకపల్లి క్లస్టర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలకపల్లి, రాకొండ, రామ్ రెడ్డి పల్లి, కమ్మ రెడ్డి పల్లి దాసు పల్లి, గౌరెడ్డిపల్లి క్లస్టర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో గౌరెడ్డిపల్లి, లక్నారం, గోలగుండం, గట్టునెల్లికుదురు గ్రామాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. నామినేషన్‌కేంద్రాలకు వంద మీటర్ల పరిది లో ఎవరూ గుంపులుగారాకుండా చూసుకోవాలని రిటర్నింగ్ అధికారితో పాటు సహాయక రిటర్నింగ్ అధికారులక పలుసలహాలు సూచనలు అందజేసారు. తరువాత తెలకపల్లి మండలంలోని 7 క్లస్టర్లలో 28 గ్రామ పంచాయతీల్లో 28 సర్పంచ్ ఎన్నికలు,260 వార్డులకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేలా అన్ని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పక్కాగా ఏర్పాటు చేయాలని ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి అలాగే గ్రామ పంచాయతీ ఎన్నిక ల్లో ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసర మైన పారదర్శకమైన వాతావరణాన్ని కల్పించాలని ఎలాంటి అవాంఛిత పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు పారదర్శకమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రతి సిబ్బందిపైన ఉందని పేర్కొన్నారు. ఎన్నికల్లో శాంతి భద్రతలను కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. ఎన్నికల ప్రక్రియను భంగ పరచాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, పెట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీంలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, అనైతిక ప్రలోభాలు వంటి తప్పిదాలు ఎక్కడైనా గమనిస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కీ సమాచారం అందించాలని ప్రజలకు ఎస్పి విజ్ఞప్తి చేశారు.

సూర్య
www.suryaa.com
శనివారం
29 నవంబరు 2025

## మండల కేంద్రంలోనీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన : సీఐ రాజేందర్ రెడ్డి



**మరికల్ సూర్య న్యూస్:** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ఆదేశాల మేరకు మరికల్ మండల కేంద్రంలో పలు గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి ఎస్సై రాములు కలిసి మండల పరిధిలో మరికల్, పెద్దచింతకుంట అప్పంపల్లి తీలేరు గ్రామలలో వివిధ పోలింగ్ కేంద్రాలను గురువారం రోజు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్రాధమిక సౌకర్యాలు తాగునీరు విద్యుత్ బ్యారికేడ్లు మరుగుదొడ్లు శానిటేషన్ వంటి సౌకర్యాలను ఏర్పాట్లను సమీక్షించారు. అదే విధంగా పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోవకుండా పోలీసు భద్రతా చర్యలు చుట్టుపక్కల నిఘా క్రమశిక్షణపై ప్రత్యేక సూచనలు చేశారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటిస్తూ ప్రజలు భయపడకుండా స్వేచ్ఛగా తమ ఓటును హక్కును వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేసింది అని సీఐ తెలిపారు.

## ఆటో డ్రైవర్ లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : సిఐ శివ శంకర్



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** ఆటో డ్రైవర్లు ట్రాఫికీ నిబంధనలు పాటించాలని, పరిమితికి మించి ప్రయాణికులను, విద్యార్థులను, కూలీలను ఎక్కించుకోరాదని, వాహనాలకు సంబంధించిన పత్రాలను కల్గి ఉండాలని సీఐ శివ శంకర్ తెలిపారు. పెరపళ్ళ నుండి నారాయణపేట టౌన్ కి వస్తున ఆటోలో ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా విద్యార్థులను, ప్రయాణికులను పరిమితికి మించి తీసుకెళ్తు ఆటో ను ప్రమాదకరంగా నడుపుతున్న ఆటో డ్రైవర్‌ను సిఐ శివ శంకర్, ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య, రూరల్ ఎస్ఐ రాముడు లు పట్టుకొని పోలీసు స్టేషన్ తరలించి కేసు నమోదు చేశారు. ఆటో డ్రైవర్ లైసెన్స్ లేకుండా, పరిమితి కంటే ఎక్కువ మంది స్కూల్ విద్యార్థులు, ప్రయాణికులను ఎక్కించుకొని రోడ్డుపై నిర్లక్ష్యంగా నడుపుతున్నట్టు గుర్తించారు. విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదం కలిగించే ఈ రకమైన నిర్లక్ష్యాన్ని అస్సలు సహించబోమని సిఐ అన్నారు. ఇలాంటి ప్రమాదకర చర్యలు భవిష్యత్తులో పునరావృతం చేస్తే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. అలాగే విద్యార్థులు వారి తల్లితండ్రులు ఆటోలలో పరిమితికి మించి పంపారాదు అని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు.

## ప్రతి గ్రామంలో బీజేపీ అభ్యర్థి పోటీలో ఉంటాడు: డి నారాయణ.



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** శ్రీరంగాపూర్ మండలం కంబాలాపూర్ గ్రామంలో బీజేపీ మండలం స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రతి గ్రామంలో బీజేపీ అభ్యర్థులు పోటీలో ఉండాలని జిల్లా అధ్యక్షులు డి, నారాయణ వివరించారు. అదేవిధంగా ప్రతి గ్రామ సమాచారం ప్రకారం పోటీలో వుండే అభ్యర్థుల పేర్లు నమోదు చేసుకొని మండలం లో అన్ని గ్రామంలో సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉంటారని ఆయన అన్నారు. ప్రతి వార్డ్ సభ్యులు కూడ పోటీలో ఉంటారని అదేవిధంగా సర్పంచ్ పదవి కాలం 2సంవత్సరాలు పూర్తి అయినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు కేంద్రం నుండి వచ్చే నిధులు రిటన్ పోతాయి అనే భయంతో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. గ్రామ పంచాయతీలకు వచ్చే ప్రతి రూపాయి కూడ కేంద్ర ప్రభుత్వం పంపడం జరుగుతుంది. అన్ని విషయాలు ప్రజలు గమనిస్తున్నారని అన్ని గ్రామ స్థానలో బీజేపీ గెలిస్తుందని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఇంచార్జ్ బి, శ్రీశైలం , మండల అధ్యక్షులు నలవోతుల విష్ణు వర్ధన్,నాయుడు సీనియర్ నాయకులు రాముడు యాదవ్, రాజు, ప్రధాన కార్యదర్శి శెట్టి రాజుల శివ, యువమోర్చ అధ్యక్షులు నరేష్ యాదవ్ ,వైస్ ప్రెసిడెంట్ లష్మినారాయణ,సోషల్ మీడియా కన్వీనర్ చరణ్,రాజేష్ ,శివ, భాను తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 29 నాగర్ కర్నూల్ జిల్లా పార్టీ కార్యాలయ్య దీక్షా దివస్ కార్యక్రమం విజయవంతం చేయండి. - ఎర్ర నాసర్ బిఆర్ఎస్ నాయకుడు



**అచ్చంపేట సూర్యన్యూస్:** నేడు నవంబర్ 29 దీక్ష దివాస్ కార్యక్రమం విజయవంతం చేయాలని బి.ఆర్.ఎస్ నాయకుడు ఎర్ర నాసర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం అమ్రాబాద్ మండలం కేంద్రలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతుదశ దిశ మార్చిన దీక్షా దివస్ దినం తెలంగాణ ఉద్యమం నాటి జ్ఞాపకాలు,తెలంగాణ ఉద్యమచరిత వేల పుటల బృహత్ గ్రంథం. ఉద్యమ పథంలో కీలక పరిణామాలు, మరుపురాని సందర్భాలు కోకొల్లలు. కానీ రాష్ట్రసాధన ఉద్యమాన్ని మలుపుతిప్పి, గెలుపు వైపు నడిపించిన అరుదైన ఘట్టం దీక్షా దివస్! అని అన్నారు. అది కేసీఆర్ సంకల్ప బలానికి, దీక్షాదక్షతకు సాక్ష్యం! అది అరవై ఏండ్ల పోరాటానికి ఆ 11 రోజులు తెలంగాణ నలుదిశలను ఏకం చేసింది. 'ప్రత్యేక రాష్ట్రం వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో!' 'కేసీఆర్ శవయాత్రో తెలంగాణ జైత్రయాత్రో!' అని గర్జించేంత ధైర్యం, తన ఉద్యమంపై నమ్మకం ఏ నాయకుడికి ఉంటుంది? ఒక్క కేసీఆర్‌కు తప్ప. అందుకే రాష్ట్ర సాధన కోసం రణగర్జన చేసి కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష. గల్లీ గల్లీనీ కదలించింది. ఢిల్లీని వణికించిందని తెలిపారు! **చరిత్రలో నిలిచిపోయేది దీక్ష దివాస్. :** తెలంగాణసాహిత్య సాంస్కృతిక పునరుజ్జీవనానికి కొత్త ఊపిరి ఇచ్చిన నాయకుడు కెసిఆర్ అని దశాబ్దాల కల అయిన తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం మెడలు వంచి తెచ్చిన అజేయ శక్తి కెసిఆర్ అనితెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అనిస్థానిక సంస్కృతి, జానపదం, బతుకమ్మ, బోనాలకి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చిన మహోన్నతుడు కెసిఆర్. తెలంగాణ స్వరాష్ట్ర పోరాట చరిత్రలో చెరగని ముద్ర వేసిన దిక్సూచి నాయకత్వం - కెసిఆర్ ఆయన అన్నారు. క్యాంపు కార్యాలయం: దీక్షా పైలాన్ ఆవిష్కరణ జిల్లా పార్టీ కార్యాలయం దీక్షా దివస్ ప్రధాన కార్యక్రమం అని తెలిపారు. అచంపేట్ నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు, యువజన%-%విద్యార్థి%-%మహిళా విభాగాల నాయకులు, అనుబంధ సంఘాలు, కార్యకర్తలు మరియు పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయగలరు. ఈ కార్యక్రమం లో అమ్రాబాద్ మండలం ఉపాధ్యక్షుడు జగన్, ఏనుపోతు గణేష్, రాజు, తదితరులు పాలుగొన్నారు.

## తిపాయిపల్లి. చిన్న గుమ్మడం కుమ్మర శాలివాహన నూతన కమిటీలు ఏకగ్రీవం ఎన్నిక





**పెబ్బేరు సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షుడు జయంతు రావు. ప్రధాన కార్యదర్శి దయానంద పిలుపుమేరకు పెబ్బేరు మండలం తిప్పాయపల్లి. చిన్న గుమ్మడం. గ్రామలలో పెబ్బేరు మండల శాలివాహన సంఘం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తిప్పాయపల్లి. చిన్న గుమ్మడం గ్రామల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. తిప్పాయపల్లి.నూతన శాలివాహన సంగం. గౌరవ అధ్యక్షులు. ఏ .లక్ష్మన్న గ్రామ అధ్యక్షుడిగా. ఏ.బాలరాజు. ఉపాధ్యక్షులుగా. కాశన్న.. ప్రధాన కార్యదర్శిగా. ఏ.రామకృష్ణ. కోశాధికారిగా. ఏ శ్రీనివాసులు.సోషల్ మీడియా ఇన్చార్జి. గోపాలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చిన్న గుమ్మడం.నూతన గౌరవ అధ్యక్షుడు.బి వెంకటయ్య. అధ్యక్షుడు. బి. బాలస్వామి. ఉపాధ్యక్షుడు. రాముడు. ప్రధాన కార్యదర్శి. బి.నాగరాజు. కోశాధికారి. బి.రాజు. సోషల్ మీడియా. మహేష్. ఏకగ్రీవంగా అనుకున్నారు. వారు మాట్లాడుతూ. కుమ్మర శాలివాహనులు తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడి ఉన్న కుమ్మర్లను బీసీ బీ నుండి బీసీఏలో కలిపేవరకు మనమందరం కలిసి పోరాటం చేద్దాం. రాజకీయాలలో సర్పంచు. ఎంపీటీసీలకు పోటీ చేసి గెలిసి.మన కుమ్మర ఐక్యతతొ . ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్దాం కుమ్మర్లు ఐకతగా ఉండి ఏకతాటిగా ముందుకు వచ్చి ప్రతి గ్రామాలలో సంఘాలు ఏర్పాటు చేసుకొని మనమందరం ఒక ఐక్యతగా ఉండి జిల్లాల్లో కమిటీలు వేసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి మన ఐక్యతను చాటుదామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో. పెబ్బేరు మండల శాలివాహన కమిటీ గౌరవ సలహాదారులు సూర్యవంశం పరుశరాముడు. మండల కమిటీ అధ్యక్షుడు. సూర్యవంశం. హర్షవర్ధన్. పెబ్బేరు యూత్ అధ్యక్షుడు సూర్యవంశం సురేష్. పెబ్బేరు టౌన్ కమిటీ అధ్యక్షుడు సూర్యవంశం.నాగన్న. మండల ప్రచార కార్యదర్శి సూర్యవంశం ధర్మతేజ. రాముడు. కుమ్మర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సింగంపేట గ్రామ సర్పంచ్ పదవిపై ఏకగ్రీవ నిర్ణయం అవసరం

### - గ్రామ అభివృద్ధే మా లక్ష్యం : విజయ్

**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా అమరచింత మండలంలోని సింగంపేట గ్రామంలో ఈసారి సర్పంచ్ పదవి ఎస్సీ మహిళల రిజర్వేషన్ కింద నిర్వహించబడుతున్న నేపథ్యంలో గ్రామ అభివృద్ధి, సామూహిక ఐక్యత అవసరం ఎంతైనా ఉందని సీనియర్ జర్నలిస్ట్ విజయ్ పేర్కొన్నారు. శు క్రవారం స్థానిక విలేకరులతో విజయ్ మాట్లాడుతూగ్రామ పెద్దలు, మహిళలు, యువత, రైతులు, కూలీలు సహా అన్ని వర్గాల ప్రజలు తమ కుటుంబం నుంచి సర్పంచ్‌గా పోటీ చేయాలని కోరడం తమ కుటుంబానికి గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రేమ, నమ్మకం, దివంగత తండ్రి కురుమన్న గారి సేవలకు గ్రామ ప్రజలు ఇచ్చిన మర్యాద అని పేర్కొన్నారు. రాజకీయాలు కంటే గ్రామసేవ ముఖ్యమని నమ్ముతున్నామని, పదవుల కోసం పోటీ చేయడం కంటే గ్రామ అభివృద్ధి కోసం పనిచేయడం తమ కుటుంబ ధ్యేయమని తెలిపారు. ప్రజల అభిలాషను గౌరవిస్తూ, తమ తల్లి మాజీ సర్పంచ్ శ్రీమతి ఏ. చింతమ్మ గారిని ఏకగ్రీవంగా ఆమోదిస్తే గ్రామ అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకరించేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. అభివృద్ధి హామీలుగా రూ. 5 లక్షల విలువైన %=ా% శుద్ధజల ప్లాంట్‌ను వ్యక్తిగత నిధులతో ఏర్పాటు చేసి, దాన్ని గ్రామపంచాయతీ లేదా మిషన్ భగీరథ ఆధీనంలో నిర్వహించేలా అప్పగిస్తామని చెప్పారు. అలాగే అంబేద్కర్ విగ్రహ సుందరీకరణ, గాంధీ, జ్యోతిరావు ఫూలే, జగ్జీవన్ రామ్, సావిత్రిబాయి ఫూలే, వాల్మీకి మహర్షి, పాపన్న గౌడ్, వడ్డె ఓబన్న వంటి మహనీయుల విగ్రహాల ఏర్పాటు చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామ ఔన్నత్యాన్ని ప్రతిబింబించేలా అమరచింత-ఆత్మకూర్ ప్రధాన రహదారిపై సింగంపేట గ్రామ స్వాగత ఆర్చి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏకగ్రీవ గ్రామాలకు ప్రభుత్వం ఇచ్చే ప్రత్యేక నిధులను పారదర్శకంగా వినియోగించేందుకు తమ కుటుంబం ముందుంటుందని చెప్పారు. ప్రత్యేకంగా, రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి గారి సహకారం సింగంపేట గ్రామ అభివృద్ధికి మరింత బలం చేకూరుస్తుందని, సుస్థిర పురోగతికి మార్గదర్శకమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం వ్యక్తిగత డబ్బు మాత్రమే కాదు, సేవా సంకల్పం ముఖ్యమని, వ్యతిరేక అభిప్రాయాలను కూడా ప్రజాస్వామ్య భావంతో స్వాగతిస్తున్నామని విజయ్ అన్నారు. సర్పంచ్ పదవిని ఆశించే ఇతర అభ్యర్థులు కూడా అభివృద్ధి పనులపై స్పష్టమైన హామీ ఇస్తే వారికి అవకాశం ఇవ్వాలన్నదే తమ కుటుంబ అభిప్రాయం అని తెలిపారు. "మన గ్రామం చిన్నదైనా, మన హృదయం పెద్దది. రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి కోసం ఒక్కటిగా ముందుకు రావాలి. సేవ చేయగల వారికి ఏకగ్రీవంగా బాధ్యత అప్పగిద్దాం" అని విజయ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సంబంధించిన మిత్ర బృందం



**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన బండారి కురుమూర్తి కుటుంబానికి ప్రభుత్వ ఉన్నత పాఠశాల - 2008 మిత్రబృందం ?33,000/- ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబానికి మనో ధైర్యం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేత, బండారి ఆనంద్, దండు శేఖర్, దండు ఎల్లప్ప, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన బర్రె దూడతో రైతు నిరసన



**తెలకపల్లి సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో శుక్రవారం రైతు కొరుపాల బిచ్చలు చనిపోయిన బర్రెదూడతో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. స్థానిక పశు వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో తన బర్రెదూడకు వైద్య చికిత్సలు అందకపోవడంతో చనిపోయిందని ఆయన ఆరోపించారు, పశు వైద్య సిబ్బందిపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, పెద్దూరు పశువైద్య సిబ్బంది విధుల నిర్వహణలో విఫలమయ్యారని రైతు బిచ్చలు విమర్శించారు. చనిపోయిన బర్రెదూడను తీసుకొచ్చి పెద్దూరు పశువైద్యశాల ఎదుట నుంచి నిరసన తెలిపారు.

## 30న లయన్స్ క్లబ్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణ పేట పట్టణంలోని లైయాన్స్ క్లబ్ లో ఆదివారం ఉదయం 9గంటల నుండి 1 గంట వరకు ఉచిత కంటి వైద్య శిబిరం ఉంటుందానీ ఇట్టి అవకాశని జిల్లాలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సక్షమ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మధన్ మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## శాంతి భద్రతల కోసం ప్రతి వాహనం తనిఖీ సీఐ



**గోపాలపేట సూర్య :** జిల్లాలో శాంతి భద్రత కోసం జిల్లా ఎస్పీ ఆదేశానుసారం ప్రతి వాహనం క్షుణ్ణంగా తనిఖీ చేస్తామని చెక్ పోస్ట్ ను అతి కఠిన నియంత్రణ ప్రదేశంగా మార్చినట్లు సీఐ కృష్ణ తెలిపారు మండల పరిధిలోని బుద్ధారం గ్రామ సమీపంలో ఏర్పాటుచేసిన చెక్పోస్ట్ ను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్టుదిట్టంగా అమలు చేయడం మా బాధ్యతాన్ని ఎన్నికల సమయంలో జిల్లా సరిహద్దులు అత్యంత సున్నిత ప్రాంతాలు అక్రమ నగదు మద్యం ప్రలోభ కర వస్తువుల రవాణా ప్రయత్నాలు ఏవైనా జరిగిన వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అక్రమ రవాణా నగదు ప్రవాహం మద్యపాన పదార్థాల కదిలికలపై తగు జాగ్రత్తలు తీసుకునేటట్లు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేష్ కుమార్ పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

## టీ-పోల్ మొబైల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలి. - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటర్ల సౌలభ్యం కోసం అందుబాటులోకి తెచ్చిన టీ-పోల్ మొబైల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. టీ-పోల్ యాప్ ద్వారా ఓటర్లు తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే వివరాలను పరిశీలించుకోవడంతో పాటు, ఓటరు స్లిప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చని అన్నారు. అలాగే టి-యాప్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని కూడా తెలియజేయవచ్చని అన్నారు. అభ్యంతరాలు, ఫిర్యాదులు ఎం.పీ.డీ.ఓలకు చేరుతాయని, వాటిని పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు. ప్లే స్టోర్ నుండి ఈ యాప్ ను %https://play.google.com/store/apps/details idRcom.cgg.gov.in.te_poll_telugu లింక్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.



## 30 మంది సర్పంచులు 60 మంది వార్డు సభ్యులకు నామినేషన్లు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** మండల వ్యాప్తంగా శుక్రవారం 7 క్లస్టర్ గ్రామాల పరిధిలో 30 మంది సర్పంచి కోసం, మరో 60 మంది వార్డు సభ్యుల కోసం నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలిపారు, వివిధ గ్రామాల నుంచి అభ్యర్థులు తమ మద్దతు దారులు, అభిమానులతో ఉత్సాహంగా కేంద్రాలకు వచ్చి తమ నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారులకు అందజేశారు.

## 2వ రోజు 43 నామినేషన్లు

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల పర్వం కొనసాగుతుంది. అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించేందుకు మండల వ్యాప్తంగా 10క్లస్టర్లను ఏర్పాటు చేయడం జరిగింది. రెండవ రోజు మండల వ్యాప్తంగా 43సర్పంచులకు, 43వార్డు మెంబర్లకు నామినేషన్లు దాఖలయ్యాయి. కాగా మండల వ్యాప్తంగా మొత్తం రెండు రోజులకు 64నామినేషన్లు సర్పంచులకు, 61నామినేషన్లు వార్డులకు దాఖలైనట్లు ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి జిల్లా ఎస్పీ జానకి



**నవాబుపేట్ సూర్య న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ జానకి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కారుకొండ, గురుకుంట, నవాబుపేట నామినేషన్ కేంద్రాలను ఆమె సందర్శించి, అభ్యర్థుల దాఖలుచేసే నామినేషన్ విధి విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది ఖచ్చితంగా ఎన్నికల నియమాలని కట్టుదిట్టంగా అమలు చేయాలని, నామినేషన్ల కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, పోలీస్ సిబ్బంది ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని, పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని, సిబ్బంది ఎవరైనా విధులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విక్రమ్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** పంచాయతీ ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం ప్రతి అధికారివిధి అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉదయం, మధ్యాహ్నం స్టేజ్%-%2 రిటర్నింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్ని ఎన్నికలు నిర్వహించినా ప్రతిసారి కొత్త సవాళ్లు ఎదురవుతాయని, అందువల్ల అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఏ పార్టీకి గాని, ఏ అభ్యర్థికి గాని పక్షపాతం లేకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించాలని ఆమె స్పష్టం చేశారు. అధికారులు తమకు కేటాయించిన గ్రామపంచాయతీలను సందర్శించి, పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేయాలని, కేటాయించిన పోలింగ్ సిబ్బందికి సమగ్రమైన శిక్షణ అందించాలని సూచించారు. అదేవిధంగా మండల స్థాయిలో పంపిణీ కేంద్రాల నుండి పోలింగ్ సామగ్రిని స్వీకరించి తనిఖీ చేసి, సిబ్బందికి సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. గ్రామపంచాయతీలలో పోలింగ్ ఏర్పాట్లు, పోలింగ్ స్టేషన్ల నిర్వహణ, ప్రతి వార్డులో వాస్తవ పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పోలింగ్ అనంతరం సర్పంచ్, వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపును నిబంధనల ప్రకారం నిర్వహించి ఫలితాలను ప్రకటించాలని, అనంతరం ఉప సర్పంచి ఎన్నికను గ్రామపంచాయతీ ప్రత్యేక సమావేశంలో పకడ్బందీగా పూర్తిచేయాలని సూచించారు. గెలుపొందిన అభ్యర్థులకు ఎన్నికల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ వెంకటరెడ్డి, ట్రైనీ జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి నికిత, డి ఎల్ పి ఓ రామ్మోహన్, మాస్టర్ ట్రైనర్ బాలు యాదవ్, రతంగపాణిరెడ్డి, పాండురంగ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవిష్కర్తలుగా ఎదగాలి -ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్

### - విజ్ఞానవంతంగా ముగిసిన చెకుముకి జిల్లా స్థాయి సైన్స్ సంబరాలు



**పాలమూరు సూర్య న్యూస్:** విద్యార్థులు విజ్ఞాన శాస్త్రాన్ని నిజ జీవిత సమస్యల పరిష్కారంలో వినియోగించి, నూతన ఆవిష్కర్తలుగా ఎదగాలని మహబూబ్నగర్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి దూకుడు శ్రీనివాస్ సూచించారు. జిల్లా కేంద్రంలోని ఆర్.వి.ఎం సమావేశ మందిరంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జిల్లాస్థాయి చెకుముకి సంబరాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విజ్ఞాన శాస్త్రాన్ని వేడుకలా జరుపుకునేలా చెకుముకి సైన్స్ సంబరాలు ప్రత్యేక పాత్ర పోషిస్తున్నట్లు ఆయన కొనియాడారు. అంతకుముందు చెకుముకి టాలెంట్ టెస్ట్ బుక్ లెట్ ను బీఈడీ కళాశాల సూపరింటెండెంట్ రామకృష్ణారావు ఆవిష్కరించారు. జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన బృందాలు ఈ పరీక్షను రాశాయి. ప్రశంసా పత్రాలు, జనవిజ్ఞాన వేదిక మహబూబ్నగర్ జిల్లా శాఖ అందించింది. ప్రభుత్వ, ప్రయివేట్ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన నాలుగు బృందాలను రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలకు ఎంపిక చేశారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ప్రహ్లాద రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వెంకటస్వామి, రాష్ట్ర కార్యదర్శి అశోక్ గౌడ్, పాలమూరు విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. జి గురుస్వామి, మహబూబ్ నగర్ ఎంఈఓ లక్ష్మణ సింగ్, జె. వి.వి. జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్వర్మ, సతీష్ కుమార్, ప్రమోద్ కుమార్, పిల్లలమర్రి బాలు కమిటీ కార్యనిర్వహ కార్యదర్శి వీరాంజనేయులు, పలు మండలాలకు చెందిన గైడ్ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వినూత్నంగా అటెండర్ చే ఘనంగా పూలే వర్ధంతి



**కోడేరు, సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం క్రొత్త సాంప్రదాయంతో ఆదర్శవంతంగా పూలే అడుగుజాడలలో జరిగింది. కళాశాలలో ఆఫీస్ సబార్డినేట్ కాళ్ళ బాల్ నారాయణ (61,సం :) చే పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆఫీస్ సబార్డినేట్ కాళ్ల బాల్ నారాయణ డిసెంబర్ 31 నాడు ఉద్యోగం నుండి పదవీ విరమణ పొందుచున్నారు. వారిచే ప్రిన్సిపాల్ ఈ కార్యక్రమం చేయించడం పట్ల అధ్యాపకులు, విద్యార్థులు ప్రిన్సిపాల్ ని అభినందించారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి



**కోడేరు, సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పసుపుల గ్రామానికి చెందిన ఎంపీ యుపిఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సి వెంకటయ్య ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా నివాళులర్పించారు. నేటి సమాజానికి మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శనీయమన్నారు. కష్టాలను సైతం అధిగమించి సామాజిక సంస్కరణల కోసం కృషి చేశారన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి.




**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం మహాత్మజ్యోతి రావు బాపూలే వర్ధంతి వేడుకలు బీసీ జేఏసీ కల్వకుర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్రం వచ్చి దాదాపు 78 ఏళ్ళు అవుతున్నప్పటికీ బీసీలకు జనాభా తమాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించడంలో ప్రభుత్వాలు మోసం చేస్తూ వస్తున్నాయని తెలిపారు, ఓట్ల కోసమే బీసీలను వాడుకుంటున్నారని, రిజర్వేషన్లలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని వారు మండిపడ్డారు. 56 శాతం ఉన్న బీసీలకు 13 శాతం బీసీ రిజర్వేషన్లు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలకు వెళ్లడం బాధాకరమన్నారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో దక్కిన కాంగ్రెస్ ను జర్నల్ స్థానంలో పోటీ చేస్తున్న బీసీలను భారీ మెజారిటీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి బీసీ జేఏసీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి ఘన నివాళులు



**పాలమూరు సూర్య న్యూస్:** భారతదేశ సామాజిక విప్లవ పితామహుడిగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచిన మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి కేవీపీఎస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. శుక్రవారం జ్యోతి బా పూలే 135 వ వర్ధంతి సిఐటియు ఆఫీసులో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే. గోపాల్ మాట్లాడుతూ భారతదేశంలో ?అంటరానితనం, కులవివక్ష వంటి మూఢాచారాలను ధైర్యంగా ఎదిరించిన గొప్ప మహానుభావుడని, ముఖ్యంగా స్త్రీ విద్య కోసం తన సతీమణి సావిత్రీబాయి పూలే గారితో కలిసి మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు. విద్య ద్వారానే సమాజంలో సమానత్వం, అభివృద్ధి సాధ్యమని చాటిన పూలే, 'సత్యాశోధక సమాజాన్ని' స్థాపించి, అసమానతలపై పోరాడి, అంధకారాన్ని తొలగించడానికి నిరంతరం శ్రమించిన మహనీయుడి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లెల మాణిక్యం రాజు, కురుమయ్య, సిఐటియు టౌన్ కార్యదర్శి చంద్రకాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, నాయకులు మనోహర్,సురేష్, బాలయ్య, వెంకట్ రాములు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** జ్యోతిరావు పూలే ఒక భారతీయ సంఘ సంస్కర్త, ఆలోచనాపరుడు మరియు సామాజిక కార్యకర్త, పేదలు, మహిళలు మరియు అంటరానివారి జీవితాలను మెరుగుపరచడానికి, కుల వ్యవస్థపై పోరాడటానికి కృషి చేసిన గొప్ప మహానుభావుడు అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పద్మావతి కాలనీలో గ్రీన్ బెల్ట్ లోని ఆయన విగ్రహానికి శుక్రవారం కుల సంఘ ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి నివాళులు అర్పించారు. సాంఘిక సమానత్వం, విద్య యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడానికి ఆయన 1873లో 'సత్యశోధక్ సమాజ్' అనే సంస్కరణ సమాజాన్ని స్థాపించిన మహానుభావుడని అణగారిన వర్గాలలో ఆత్మస్థైర్యం నింపడానికి కృషి చేశారనీ కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి, విద్య మరియు సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించింది మహిళా విద్యకు ప్రాధాన్యతనిచ్చి, అంటరానితనం రూపుమాపడానికి పోరాడిన గొప్ప మహనీయుడని శ్రీనివాస్ సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకుడు సారంగి లక్ష్మి కాంత్, కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు బాలరాజ్, జాంద్ర సంఘం మాజీ అధ్యక్షుడు మహేందర్, నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు కిన్నెర శేఖర్, సగర సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా యూత్ అధ్యక్షుడు పాలమూర్ వెంకటేష్ గౌడ్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గం కన్వీనర్ బి.శేఖర్, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు చిట్లపల్లి దుర్గేష్, రజక సంఘ నాయకులు మల్లేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## కుల వ్యవస్థ నిర్మూలన, మహిలోద్ధరణకు జ్యోతి రావ్ పూలే కృషి

### మండల కేంద్రంలో ఘనంగా వర్ధంతి వేడుకలు

### మాట్లాడిన ఎండి జబ్బార్...



**మదనాపురం సూర్య:** కుల వ్యవస్థ నిర్మూలన కోసం పాటుపడి, మహిలోద్ధరణకు జ్యోతిరావుపూలే కృషి చేశాడని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు ఆధ్వర్యంలో చేపట్టిన జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలకు ఎండి జబ్బార్ హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను కల్పించడం కోసం సత్యశోధక్ సమాజ్ ని ఏర్పాటు చేశాడన్నారు. జ్యోతిరావు పూలేతో పాటు ఆయన భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళల విద్యకు మార్గదర్శకులుగా నిలిచారన్నారు. ఎందరో మహనీయులు జ్యోతిరావు పూలే చూపినటువంటి బాటలో నడిచి దేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారన్నారు. నిరక్షరాస్యతను నిర్మూలించి, సామాజిక చైతన్యాన్ని తీసుకురావడంలో అహర్నిశలు కృషిచేసిన జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమని ప్రతి ఒక్కరూ ఆయన చేసిన మేలులు మరిచిపోవద్దని వెల్లడించారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా సిఐటియు కార్యదర్శి మండ్ల రాజు,కేవిపిఎస్ నాయకులు బడికిని విష్ణు, వెంకటేష్, చిరంజీవి, చెన్నయ్య, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయ సాధనకై ఉద్యమిస్తాం

### అచ్చంపేట సిపిఎం మండల కార్యదర్శి వర్ధ సైదులు



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 135వ వర్ధంతిని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ ఎం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ రాములు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వర్ధ%శీ% సైదులు మాట్లాడుతూ 11 ఏప్రిల్ 1927 నా మహారాష్ట్రలోని పూణేలో పూలే గారు జన్మించారని 28/ 11/1890 న మృతి చెందారని వారు అన్నారు. బడుగు బలహీన వర్గాలతో పాటు దళితుల హక్కుల కొరకు నిరంతరం పోరాటం చేశారని, సావిత్రిబాయి పూలేను వివాహం చేసుకొని ఆమెకు చదువు నేర్పి భారత దేశంలో మహిళల కొరకు మొట్టమొదటి పాఠశాలను స్థాపించిన ఘనత పూలేకి దక్కిందని వారు అన్నారు. పూలే ఎంతోమందికి స్ఫూర్తి దయకమని కొనియాడారు%శొ%భర్త చనిపోతే వారితో పాటు భార్యను కూడా చంపే పద్ధతికి సతీసహగమనంకు వ్యతిరేకంగా మహిళలతో కలిసి పోరాడారని గుర్తు చేశారు. బంతి భోజనాల్లో దళితులను భాగ్యసామ్యం చేసి కుల మతాలకు అతీతంగా నిరంతరం కృషి చేశారని వారు అన్నారు. ప్రతి ఒక్కరూ పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఆయన చేసిన మంచి పనులు కనీసం కొంతవరకైనా ఆయన ఆశయాలు సాధనకై కృషి చేయాలని వారు అన్నారు. నేటికీ గ్రామాలలో అస్పృశ్యత అంటరానితనం ఇంకా మిగిలే ఉందని వారు అన్నారు వీటికి వ్యతిరేకంగా పోరాటం చేసినప్పుడే నిజమైన పూలే గారికి ఘన నివాళులు అర్పించడం అన్నారు. ఈ కార్యక్రమంలో బల్మూరు సిపిఎం మండల కార్యదర్శి శంకర్ నాయక్,అమ్రాబాద్ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్, కెవిపిఎస్ బల్మూర్ కార్యదర్శి రాధాకృష్ణ, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు సైదమ్మ, లక్ష్మి, అడ్డకూలి సంఘం నాయకులు వెంకటయ్య, పాండు, రాము, రాజు, పర్వతాలు పాల్గొన్నారు.

## ఐజ పట్టణంలో పూలేకు ఘన నివాళి: యువత ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలోని ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే 135వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉదయం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రజా సంఘాల నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి తమ గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిబాపూలే ఈ దేశానికే ఆదర్శవంతుడైన సంఘ సంస్కర్త అని కొనియాడారు. చిన్నతనంలోనే పెళ్లయినప్పటికీ, అక్షర జ్ఞానం లేని కాలంలోనే తమ భార్య సావిత్రిబాయి పూలేకు చదువు చెప్పించి, ఆమె చేత పాఠశాలలను నెలకొల్పడం గొప్ప విషయమని గుర్తు చేసుకున్నారు. అంతేకాక, అంటరానితనం, సతీసహగమనం వంటి దురాచారాలకు వ్యతిరేకంగా ఆ రోజుల్లోనే పూలే గారు పోరాడారని, నేటి యువత తప్పకుండా వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం పోరాటంలో కొంత వెనుకడుగు కనిపిస్తోందని, ఉద్యమాల ద్వారా మహనీయులను గుర్తు చేసుకుని, వారి ఆశయాలను, సామాజిక సంస్కరణ లక్ష్యాలను ముందుకు తీసుకుపోవాల్సిన సామాజిక బాధ్యత అందరిపైనా ఉందని ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. ఈ నివాళు లర్పణ కార్యక్రమంలో బీజేపి నాయకులు, టీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, మాల మహానాడు నాయకులు, బేడ బుడగ జంగం నాయకులు, హెూలియో దాసరి నాయకులు, భీమ్ ఆర్మీ నాయకులు, బీఎస్పీ నాయకులు, అంబేద్కర్ వారసులు, పట్టణ ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొని మహాత్మ జ్యోతిబాపూలే సేవలను స్మరించుకున్నారు.

## రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు మాస్టర్ మైండ్ విద్యార్థులు ఎంపిక



**పెబ్బేరు సూర్యన్యూస్:** ప్రతి ఏటాజనవిజ్ఞానవేదిక తెలంగాణలో నిర్వహించేట టువంటి చెకుముకి సైన్స్ సంబరాలు 2025 జిల్లా స్థాయిలో పెబ్బేర్ మాస్టర్ మైండ్స్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయిక ఎన్నిక కావడం జరిగిందని మాస్టర్ మైండ్ డైరెక్టర్ ఈర్లదిన్నె రంగారెడ్డి తెలిపారు ఆయన మాట్లాడుతూ ఈ పోటీలలో విద్యార్థులు షర్మిల, ఉదయ్ కుమార్ రెడ్డి మరియు కీర్తనలు పాల్గొని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన ఈ విద్యార్థులను వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని, జన విజ్ఞాన వేదిక సభ్యులు మెమెంటోతో ఘనంగా సన్మానించి అభినందించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఈర్లదిన్నె లావణ్య. ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ ఏకగ్రీవం పదవి కుమ్మరి శేఖర్



**మల్దకల్ సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర పంచాయతీ ఎన్నికల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో నోటిఫికేషన్ విడుదలైన మరుసటి రోజు కీలక పరిణామం చోటుచేసుకుంది. జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం పరిధిలోని మిట్టదొడ్డి గ్రామ సర్పంచ్ ఎన్నిక పూర్తయింది. పోటీ లేకుండానే సర్పంచ్ పదవి కుమారి శేఖర్ 90 లక్షలకు గ్రామ పెద్దల సమక్షంలో ఏకగ్రీవం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పదవి కుమారి శేఖర్ మాట్లాడుతూ: పంచాయతీ పరిధిలోని అభివృద్ధికి, ప్రజల సమస్యలను పరిష్కారంలో తన వంతు కృషిగా చేస్తానని, మిట్టదొడ్డి గ్రామ ప్రజలకు నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందున గ్రామ ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## సద్దలోనిపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ ఏకగ్రీవం- బెల్లం నరసింహులు



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల%శీ% సద్దలోనిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవం గ్రామ పెద్దల సమక్షంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం బెల్లం నరసింహులు తండ్రి బెల్లం గోవిందుని గ్రామ పెద్దల సమక్షంలో సమ్మతితో ఎన్నుకొని సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ గోపాల్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

**పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**సూర్య, వనపర్తి ప్రతినిధి** :ఘనపురం మండలం కోతులకుంట తాండ మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ ఆధ్వర్య%శీ%లో మాజీ ఉపసర్పంచ్ పాండు నాయక్ ఆయన సతీమణి చంద్రమ్మ తన అనుచరులు 30మందితో మాజి మంత్రి.నిరంజన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## ఫిజియోథెరపీ దివ్యాంగ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతుంది.

- ప్రతి శుక్రవారం నిర్వహించే క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. ఐఆర్పి టీచర్ గోరెంట్ల నిరంజన్.
- అభినందిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు.
- చేతులు కాళ్లు బలపడితేనే భవిష్యత్తు. ఐఆర్పి టీచర్ నిరంజన్



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం శుక్రవారం ఒక్కసారిగా పిల్లల హర్షధ్వనులతో మార్మోగింది. నడకలో ఇబ్బందులు పడే చిన్నారులు, చేతులు,కాళ్లు బలహీనంగా ఉండి అడుగులు వేయలేని పిల్లలు%ొ% ఫిజియోథెరపీ చికిత్స పొందేందుకు తమ తల్లిదండ్రులతో కలిసి శిబిరానికి చేరుకున్నారు. వారంలో ఒక రోజు వచ్చే ఈ సేవలు వారి జీవితాల్లో మార్పు తెచ్చే ఆశాకిరణంగా మారుతున్నాయి. డాక్టర్ చంద్రపాల్ రెడ్డి, ఐఆర్పీ నిరంజన్ లు పిల్లలను పరీక్షించి ప్రత్యేక వ్యాయామాలు నేర్పారు. లోకోమోటార్ డిజెబిలిటీ ఉన్న పిల్లలకు ఇలాంటి ఫిజియోథెరపీ చాలా అవసరం. క్రమం తప్పకుండా వస్తే అడుగుల బలం పెరుగుతుంది, వంకరగా ఉన్న చేతులు,కాళ్లు నెమ్మదిగా సరిజేస్తాయి. ఈ క్యాంపు పిల్లలకు కొత్త జీవితాన్నిస్తుంది అని అధికారులు చెప్పారు.శిబిరానికి వచ్చిన తల్లిదండ్రుల కళ్లలో ఆశతో పాటు ఆనందం కూడా మెరిసింది. తమ పిల్లలు సరిగ్గా నడవాలన్న కోరికను ఈ శుక్రవారం క్యాంపు నెరవేర్చుతుందనే నమ్మకం వారిలో పెరుగుతోంది. పిల్లల చిన్నచిన్న ప్రయత్నాలు తల్లిదండ్రులకు పెద్దపెద్ద ఆశలు చూపుతున్నాయి. ఒకప్పుడు తన కూతురు నిలబడగానే భయపడేదని చెప్పిన ఓ తల్లి ఇప్పుడు రెండు అడుగులు వేసింది దీన్నంటే మా ఇంటికి పండుగ ఏముంటుంది అని ఆనందం వ్యక్తం చేసింది.ప్రతి శుక్రవారం జరిగే ఈ ఫిజియోథెరపీ శిబిరం దివ్యాంగ చిన్నారుల చిరునవ్వులకు బలమైన ఆధారంగా నిలుస్తోంది. మండల ప్రజలు, చిన్నారుల తల్లిదండ్రులు ఈ సేవలను అభినందిస్తున్నారు.

## నూతన విత్తన చట్టం -2025- ముసాయిదా పై సదస్సు


- నూతన ముసాయిదా చట్టంపై రైతులు సలహాలు, సూచనలు అందించాలి:
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** భారత ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన విత్తన చట్టం 2025 ముసాయిదా పై చేయ వలసిన మార్పులు,చేర్పులు పై రైతులు, ఎన్.జి.ఓ లు,రైతు సంఘాలు తమ సూచనలు సలహాలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. శుక్రవారం నూతన విత్తన చట్టం 2025 ముసాయిదా పై దివిటిపల్లి రైతు వేదికలో నిర్వహించిన అభిప్రాయ సేకరణ చర్చా సదస్సును జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ సాగు పరిస్థితులకు అనుగుణంగా భారత ప్రభుత్వం నూతన విత్తన చట్టం 2025 ముసాయిదా ప్రతిపాదించడం జరిగిందని అన్నారు. ఈ ప్రతిపాదిత చట్టం ద్వారా నాణ్యమైన విత్తనాలు మరియు నర్సరీ మొక్కలు యొక్క నాణ్యతను సరైన విధంగా నియంత్రించాలని ఉద్దేశంతో ముఖ్యంగా రైతులకి నాణ్యమైన విత్తనాలను పెద్ద ఎత్తున అందించాలనే కారణలతో, మరియు నాణ్యత లోపం, నకిలీ విత్తనాలను పూర్తిగా అరికట్టాలని, విత్తనాల దిగుమతిని కూడా సరళీకరించడానికి మరియు రైతు హక్కులని పూర్తిగా పరిరక్షించాలనే ఉదేశ్యంతో ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని వివరించారు. విత్తన చట్టం అమలు చేయాలని భాగంలో వాణిజ్య సరళీకరణ మరియు ఏవైనా ఉలంఘాలు జరిగినప్పుడు వాటికి కారణమైన వారిని, పూర్తిగా శిక్ష అర్హులు చేయడానికి కూడా వెనకాడకుండా ఈ చట్టంలో వివిధ నిబంధనలు పొందుపరచడం జరిగిందని ఆమె వివరించారు. ఈ చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించడానికి ముందుగా వివిధ లబ్ధిదారులతోటి,రైతులు, ఎన్ .జి.ఓ లు,రైతు సంఘాలు, ప్రయోజనకారులతోటి చర్చలు చేపట్టి వారి ద్వారా వచ్చే సలహాలు మరియు సూచనలని తీసుకొని ఈ బిల్లులో మార్పులు చేసిన తర్వాత ఆమోదించడం జరుగుతుందని అన్నారు ఈ ప్రత్తిపాదిత చట్టంలో మొత్తం పది అధ్యాయాలు మరియు 48 విభాగాలు ఉన్నాయని అన్నారు. గత విత్తన చట్టం 1966లో ఉన్న లోపాలు సవరించి నూతన విత్తన చట్టం 2025 ముసాయిదా ప్రతిపాదించినట్లు, ముసాయిదా పైపూర్తిగా తమ అభిప్రాయాలు తెలుపాలని కోరారు.మీ అభిప్రాయాలు, సూచనలు క్రోడీకరించి ప్రభుత్వం కు పంపించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ ,ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ప్రారంభం

- గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు
- సోషల్ మీడియా ప్రచారంపై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టండి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





నాగర్‌కర్నూల్, ప్రతినిధి సూర్యన్యూస్: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి జీ-1 కార్యాలయంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మీడియా సెంటర్‌ను ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారంపై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోజువారి దినపత్రికలతో పాటు టివిలో వివిధ ఛానల్స్‌తో పాటు లోకల్ ఛానల్స్ ను పర్యవేక్షించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. అనంతరం హెల్ప్లైన్ డేస్ సెంటర్ ను ప్రారంభించారు. 08540 230201 నెంబర్ అందుబాటులో ఉంటుందని, ప్రజలు ఎవరైనా ఫిర్యాదులు చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. హెల్ప్ లైన్ సెంటర్లు సిబ్బంది 24 గంటలు ఉంటూ ఫిర్యాదులను స్వీకరించిన నమోదు చేసి, వెంటనే పరిష్కారమయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ ఉద్యోగులు, రాము, శివ, వెంకటయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐజలో బీఆర్ఎస్‌కు మరోసారి షాక్

- కాంగ్రెస్ గూటికి మాజీ ఎంపీపీ ప్రహ్లాద్ రెడ్డి
- అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సమక్షంలో చేరికబీ త్వరలో ఐజలో భారీ చేరికల కార్యక్రమం



**ఐజ సూర్య న్యూస్ :** అలంపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికల పరంపర కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో, ఐజ మండల తాజా మాజీ ఎంపీపీ ప్రహ్లాద్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీని వీడి శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ ప్రహ్లాద్ రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రహ్లాద్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. తమ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ మాత్రమే సరైన వేదిక అని తాను విశ్వసించినట్లు చెప్పారు.త్వరలోనే ఐజ మండలంలో పెద్ద ఎత్తున చేరికల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానని ప్రహ్లాద్ రెడ్డి ప్రకటించారు. స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో విజయాన్ని లక్ష్యంగా చేసుకుని ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. సంపత్ కుమార్ స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చే అందరినీ ఆహ్వానిస్తున్నామని, నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ బలోపేతానికి తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని డాక్టర్ సంపత్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆర్డీఎస్ చైర్మన్ సీతారామ రెడ్డి, యపదీన్నే సోమశేఖర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఎస్. దీపక్ ప్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే

**- సమానత్వం కోసం ఉద్యమించిన సామాజిక కార్యకర్త**

**- వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి**



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** తనభార్య సావిత్రిభాయ్ పూలేతో కలిసి బాలికల కోసం దేశంలో మొదటి పాఠశాలను స్థాపించి మహిళలకు విద్యాబోధన చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే అని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ కుల వివక్షతను తొలగించి సామాజిక సమానత్వం కోసం ఉద్యమించిన సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త సంఘ సంస్కర్త పూలే అన్నారు.దళిత వర్గాల అభివృద్ధి, సాధికారత కోసం ముందుకు తీసుకువచ్చి మహిళలకు కూడా విద్య అందించాల్సిన అవసరాన్ని ఉందని తన సతీమణి సావిత్రి భాయ్ గారి తో విద్యాభ్యాసం చేయించిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు.కార్యక్రమంలో వనపర్తి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, పట్టణ మాజీ కౌన్సిలర్లు చీర్ల సత్యం, వెంకటేష్, మధుగౌడ్, యాదగిరి, శరవంద, విభూది నారాయణ, వినోద్ గౌడ్, బొంబాయి మన్నెకొండ, పరుశురాం, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ ఎస్టి, ఎస్సి, బిసి, మైనార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## 'దీక్ష-దివాస్' పోస్టర్ ఆవిష్కరణ నేటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపు




**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు శుక్రవారం ఐజ పట్టణ కేంద్రంలో 'దీక్ష-దివాస్' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఐజ పట్టణంలోని గెస్ట్ హౌస్ రోడ్డు, ఎక్లాస్‌పురం నరసింహారెడ్డి వారి స్వగృహం వద్ద బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గౌరవ శాసనసభ్యులు విజయుడు తో పాటు ఐజ మున్సిపాలిటీ, ఐజ మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఈ ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, నేడు అనగా ఈరోజు నవంబర్ 29వ తేదీన గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరగబోయే 'దీక్ష-దివాస్' కార్యక్రమానికి ఐజ మున్సిపాలిటీ, ఐజ మండలం నుండి బీఆర్ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు పునరావసం కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ప్రత్యేక అవస రాలు గల పిల్లలకు పునర వాసం కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్‌తో కలిసి "మాతృత్వం ఒకవరం - అందుకు దత్తత మరో మార్గం"కు సంబందించిన వాల్ పోస్టర్ కలెక్టర్ సిక్తా పట్నాయక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాను సారంగా ప్రతి సంవత్సరం నవంబర్ నెలను దత్తత తీసుకున్న నెలగా జరుపుకో వడం జరుగుతదని అలాగే ఈ సంవత్సరం కూడా జరు పుకుంటారని తెలిపారు. ప్రతీ ఏటా మాదిరిగానే ఈ ఏటా థీమ్ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సంస్థాగతంగా లేని వారికి పునరావాసం కల్పించ డమే ఉదేశ్యంఅనిఆమె చెప్పారు. ప్రతి బిడ్డ ఇనీట్యూ షన్ లోనే మగ్గి పోకుండా వారిని దత్తత ఇవ్వాలని, పిల్లలను అక్రమంగా కొనడం కానీ, అమ్మడం కానీ చేయ కుండా చట్ట ప్రకారంగా దత్తత తీసుకోవాలని కలెక్టర్ తెలి పారు. పిల్లలు పుట్టిన తర్వాత వద్దు అనుకునే వాళ్ళు మహిళా శిశు సంఘక్షే శాఖ కార్యాలయాన్ని సంప్రదించి తమ పిల్లలను అప్పగించా లని సూచించారు. ఈ ఏడాది ప్రత్యేక అవసరాలు గల పిల్లల సంస్థాగత పునరావాసం అనే థీమ్‌తో ఈ ప్రచారం జరుగుతుందని, దీని ముఖ్య ఉద్దేశ్యం ప్రత్యేక అవసరాలు గల పిల్లలను దత్తత తీసుకోవ డాన్ని ప్రోత్సహించడం, దత్త త గురించి ఉన్న అపోహలు, అపార్థాలను తొలగించడం, దత్తత ద్వారా పిల్లలు, కుటుం బాలకు కలిగే సంతోషాన్ని చాటడమే అని వివరించారు. బాలల న్యాయ (బాలల రక్షణ మరియు సంరక్షణ) చట్టం, 2015 ప్రకారం చట్ట విరుద్దంగా పిల్లలను పెంచు కోవడం నేరమని, చట్ట విరు ద్ధంగా పిల్లలను దత్తత ఇచ్చి నా.. తీసుకున్నా.. వారికి 3 సంవత్సరాల కారాగార శిక్ష, లక్ష రుపాయల జరిమానా విధించడం జరుగుతుంద న్నారు. ఏ ప్రయోజనం కోసం అయినా ఒక బాలుడు/బాలికను అమ్మడం కానీ కొనడం గానీ జరిగితే వారికి ఐదేళ్ళ వరకు కఠిన కారాగార శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగు తుందన్నారు. ప్రభుత్వమే కోర్టు ద్వారా చట్టబద్ధంగా దత్తత ఇవ్వడం జరుగుతుం దని తెలిపారు. అంతే కాకుం డా వైద్యశాల/నర్సింగ్ హోమ్/ప్రసూతి గృహంలో పని చేసే సిబ్బంది పై నేరానికి పాల్పడినట్లయితే వారికి విధించే జైలు శిక్షకాలం 3 సం॥ల నుండి 7 సం? ల వరకు ఉంటుందని ఆమె తెలిపారు. ఆన్ లైన్ ద్వారా ఇంటి వద్ద నుంచే దత్తత కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు తమ పాన్ కార్డు, దంపతుల ఫోటోలు (4ఐ6) సైజు - నివాసం ధృవీకరణ పత్రం (ఆధార్ కార్డు/ఓటర్ గుర్తింపు కార్డు/పాస్ పోర్టు/డ్రైవింగ్ లైసెన్స్ ) మరియు ఆదాయ ధృవీకరణ పత్రం (సాలరీ స్లిప్ / ఐటి రిటర్న్లు ), వివాహ ధృవీకరణ పత్రం (రిజిస్ట్రేషన్ కార్యాల యం నుండి), జనన ధృవీ కరణ పత్రాలు, (దంపతు లిద్దరివీ) దంపతులిద్దరికీ ఎటువంటి దీర్ఘకాలిక లేదా ప్రాణాంతక వ్యాధులు లేవని దత్తతకు అర్హులని డాక్టర్ చేత పొందిన మెడికల్ సర్టిఫికేట్ జతపర్చీ దరఖాస్తు చేసుకొనే సమయంలో రూ6,000/- లను పాప/బాబును తీసు కొనేటప్పుడు రూ 50,000/- లను ప్రభుత్వానికి డి.డి. రూపంలో చెల్లించాల్సి ఉంటుందన్నారు. దత్తతకు సంబంధించిన మరింత సమాచారం కోసం శిశుగృహ, జిల్లా బాలల పరిరక్షణ విభా గం, జిల్లా సంక్షేమాధికారి కార్యాలయం నారాయణ పేటను సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్ర మోహన్, డీసీపీ ఓ కరిష్మా, ఆరోగ్య శాఖ అధికారి బిక్షపతి పాల్గొన్నారు.

# ప్రభుత్వ బీసీ సంక్షేమ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎంఈఓ

**- నాణ్యమైన భోజనాన్ని అందించాలి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన ఎంఈఓ రవీంద్రబాబు**



**ధరూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎంఈఓ రవీంద్రబాబు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.రిజిస్టర్స్, స్టాక్ రూమ్ కిచెన్ రూమ్ ఆఫీస్ రూమ్ లివింగ్ రూమ్ చెక్ చేయడమైనది. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎంఈఓ భోజనానికి సంబంధించినటువంటి పలు రికార్డులను పరిశీలించి నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని వడ్డించాలని హాస్టల్ వార్డెన్ నర్సింలకు తెలియజేశారు. ఎంఈఓ రవీంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని వడ్డించడంతోపాటు బియ్యం నాణ్యత వంట విధానం కిచెన్ శుభ్రత తాగునీటి సదుపాయంలో సక్రమంగా నిర్వహించాలన్నారు వంట పాత్రలు శుభ్రంగా కడిగి వంటలు చేయాలన్నారు భోజనములో నాణ్యత లోపిస్తే సహించేది లేదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలే అని అన్నారు. భోజనాన్ని రుచికరంగా శుభ్రంగా, నాణ్యత తో వండాలని వంట వారికి ఆదేశించడం జరిగింది. ఆహార నాణ్యత పై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అలాగే పిల్లల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు.

# గ్రామ అభివృద్ధి జరగాలి అంటే బీజేపీకే మద్దతు ఇవ్వండి

**- జిల్లా అధ్యక్షుడు టపాల రామాంజనేయులు**



**ఐజ సూర్య న్యూస్ :** గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజలు భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కే మద్దతు ఇవ్వాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు టపాల రామాంజనే యులు విజ్ఞప్తి చేశారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో శు క్రవారం ఐజ మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్త ల సమావేశం జరిగింది. అయిజ మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ ఎస్. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించగా, జిల్లా అధ్యక్షుడు టపాల రామాంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టపాల రామాంజనేయులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు అమలు చేసిందని తెలిపారు. ఈ పథకాలు ప్రజల ఇంటివద్దకే చేరాయని ఆయన వివరించారు అందులో కొన్ని ఇవి ఉజ్వల యోజన ప్రతి ఇంటికి ఉచిత గ్యాస్ కనెక్షన్. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పేదలకు ఉచిత గృహ నిర్మాణం. ఆయుష్మాన్ భారత్ రూ. 5 లక్షల ఆరోగ్య బీమాతో ఉచిత ఆరోగ్య సేవలు. పీఎం కిసాన్, పీఎం జనసేవ వృద్ధుల కు, రైతులకు, దివ్యాంగులకు నేరుగా నగదు జమ. గ్రామీణాభివృద్ధి పథకాలు గ్రామాల్లో రోడ్లు, కాల్వలు, తాగునీటి కోసం భారీ నిధులు. జన ఔషధ కేంద్రాలు పేద కుటుంబాలకు చౌక ధరల్లో ఔషధా లు. ఈ అభివృద్ధి కార్యక్రమాలన్నీ కాంగ్రెస్ కాదు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తోంది. అందుకే ప్రజలు బీజేపీపై నమ్మకం పెట్టుకున్నారు," అని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని టపాల రామాంజనేయులు ఆరోపించారు. రోడ్లు చెడిపోవడం, నీటి సమస్యలు పెరగడం, డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతినడం వంటి సమస్యలు ఎక్కువయ్యాయని ఆయన పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన రీతిలో వినియోగించడంలో విఫలమైందని మండిపడ్డారు. ప్రజలు మోసపోవడం ఇక చాలు. నిజమైన అభివృద్ధి కావాలంటే బీజేపీకే అవకాశం ఇవ్వాలి. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించండి," అని ఆయన విజ్ఞప్తి చేశారు.అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, రాజశేఖర్, అంజి, నాగరాజు, శివన్న, గోపాల్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757